Email:prajamantalu@gmail.com www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 145
పేజీలు - 8 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
ఆదివారం 26, నవంబర్-2023

## నిజామాబాద్‌లో బిఆర్‌ఎస్‌కు బిగ్ షాక్



2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# బిఆర్‌ఎస్ అవినీతి పానలకు చరమగీతం

- బిజెపి, బిఆర్‌ఎస్‌లు రెండూ ఒక్కటే
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ



**నిజామాబాద్,నవంబర్25 :** తెలంగాణలో ఇక బిఆర్‌ఎస్ అవినీతి పాలన అంతం కాబోతున్నదని, బిజెపి, బిఆర్‌ఎస్ రెండూ తెలంగాణ ద్రోహ పార్టీలని అన్నారు. బోధన్‌లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్‌ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం,నరేంద్ర మోడీ నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. నా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారు.. నాకు ప్రభుత్వ ఇంటిని తొలగించారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారని.. అక్కడ మోడీ.. ఇక్కడ కేసీఆర్ ఒకటే అని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ కారు పంచర్ అయ్యిందన్నారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగు తోందని తెలిపారు. కాళేశ్వరం పేరుతో పెద్ద కుంభకోణం చేశారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. దొరలకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగు తోందన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. మళ్ళీ అధకారంలోకి వేస్తే భూములు గుంజుకుంటారని విమర్శించారు. కేసీఆర్ చదువుకున్న పాఠశాల కాంగ్రెస్ పార్టీ కట్టిందే అని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ఐటీ సిటీ చేసింది కాంగ్రెస్ అని.. మెట్రో కాంగ్రెస్ హయంలోనే వచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు దోపిడీదారులన్నారు. లిక్కర్ మాఫియా, భూదందా కేసీఆర్ కుటుంబంలో ఉందని దుయ్యబట్టారు. దళితబంధు, ఎస్సీ, ఎస్టీ సబ్ ఎలాన్ దారి మళ్లించారని ఆరోపించారు. వచ్చేది ప్రజల ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ఏ బిల్లు పెట్టినా కేసీఆర్ మద్దుతు ఇచ్చారన్నారు. మూడు బిల్లులను తాను కళ్ళారా చూసినట్లు తెలిపారు. తెలంగణ తన సొంత ఇల్లు అని పేర్కొన్నారు. కేసీఆర్ మీద ఒక్క కేసు పెట్టలేదని.. కేసీఆర్‌కు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపించారు. కేసీఆర్, బీజేపీని తరిమికొట్టాలని.. కేంద్రంలో బీజేపీని, మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణలో, మోడీ ఢిల్లీలో రాజ్యమేలుతున్నారని అన్నారు. కారు టైరులు కాంగ్రెస్ పంచర్ చేసిందని.. బీఆర్‌ఎస్ గాలి తీశారని.. ఢిల్లీకి వెళ్లి మోడీని పంచరు చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల తెలంగాణ తెచ్చుకుందామని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

## మతపర రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం



- అధికారంలోకి రాగానే 4శాతం రిజర్వేషన్లు ఎత్తేస్తాం
- తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి వుంది
- ఎస్సీ వర్గీకరణను సాధించి చూపుతాం
- అవినీతి కెసిఆర్‌ను ఇంటికి పంపించడం ఖాయం
- మీడియా సమావేశంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

**హైదరాబాద్,నవంబర్25 :** మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. బిజెపి అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేస్తామని ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన తెలంగాణపై వరాల జల్లు కురిపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే 4శాతం ముస్లిం రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి అవకాశమిస్తే వరి పంటకు వెయ్యి రూపాయల బోనస్ ఇస్తామన్నారు.

## ప్రజాదర్బార్ ఏమైంది..?

- 5 లక్ష కోట్ల అప్పుల రాష్ట్రంగా మారింది
- రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తుంది
- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్
- ఇద్దరు ఎంపీలతో తెలంగాణ రాలేదు
- సకలజనులు పోరాటం చేస్తేనే రాష్ట్రం వచ్చింది
- జేపీసీ ఆధ్వర్యంలో కొట్లాడినం..
- సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారు: చాడ వెంకట్‌రెడ్డి
- మీడియా సమావేశంలో కాంగెస్, సీపీఐ, జనసమితి నేతలు

**హైదరాబాద్,నవంబర్25 :** రాష్ట్రం మొత్తం మావైపే చూస్తుందన్నారు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్. శనివారం ప్రగతి భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కాంగెస్, సీపీఐ, జనసమితి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, సీపీఐ, జనసమితి పార్టీలు కలిసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం. మా కలయికతో బీఆర్‌ఎస్‌ను ఓడిస్తున్నాం. ప్రచార కో ఆర్డినేషన్ కమిటీ వేసుకొని అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నాం. ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది' అని తెలిపారు. అనంతరం చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడారు. 'ఏ లక్ష్యం మేరకు తెలంగాణ సాధించుకున్నామో అది నెరవేరడం లేదు. ఇద్దరు ఎంపీలతో తెలంగాణ రాలేదు. సకలజనులు పోరాటం చేస్తేనే రాష్ట్రం వచ్చింది. జేపీసీ ఆధ్వర్యంలో కొట్లాడినం.. సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారు. మోడీ రాష్ట్ర ఏర్పాటుపై విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనే సాగుతుంది. కేసీఆర్ మంత్రి వర్గంలో ఉద్యమకారులున్నారా. కాళేశ్వరం అద్భుతం అన్నారు ఏమైంది? కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు కులాయా? పేపర్ లీకేజ్ లతో ఉద్యోగాల భర్తీ కాలేదు. నిరుద్యోగులు కేసీఆర్‌పై కోపంగా ఉన్నారు. నియంత పరిపాలన సాగుతోంది. ప్రజాదర్బార్ ఏమైంది.. 5 లక్ష కోట్ల అప్పుల రాష్ట్రంగా మారింది.

# ఓటమి భయంతోనే పరార్

- ప్రజల నుంచి ఛీత్కారం తప్పదనే కామారెడ్డికి మకాం
- కెసిఆర్‌ను ఓడిస్తేనే తెలంగాణకు ముక్తి
- గజ్వేల్ ప్రచారంలో ఈటెల రాజేందర్ విమర్శలు



సిద్దిపేట,నవంబర్25 : హుజూరాబాద్‌కు నువ్వు రాకపోతే నీ దగ్గరకే నేనోస్త అని గజ్వేల్‌కు వచ్చిన.. నేను వచ్చాక నువ్వు కామారెడ్డి పారిపోయావు' అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈటెల రాజేంర్ వ్యాఖ్యలు చేశారు. ఓటమి భయంతో గజ్వేల్ వదిలి కామారెడ్డిలో పోటీకి దిగారని అన్నారు. ఇక్కడి ప్రజలకు ఏనాడూ అందుబాటులో లేకపోవడంతో ఓడిస్తారన్న భయం పట్టుకుందని, అందుకే కామారెడ్డిలో పోటీకి దిగారని అన్నారు. జిల్లాలోని ములుగు మండలంలోని కొత్తూరుతో పాటు పలు గ్రామాల్లో బీజేపీ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో గజ్వేల్ బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ సభకు ప్రజలు రాకుండా ఉండేందుకు కేసీఆర్ దావత్లు చేస్తున్నారన్నారు. ఈటెల పేదోళ్ల వైపు, ధర్మం వైపు ఉంటాడని... ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ అన్యాయానికి వ్యతిరేకంగా పిడికిలి ఎత్తుతాడని స్పష్టం చేశారు. బీజేపీకి అధికారం ఇస్తే కేసీఆర్ కాదు.. కేసీఆర్ జేజెమ్మతో కొట్లడుతా అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 30 వేల మంది కేసీఆర్ బాధితులు ఉన్నారన్నారు. కేసీఆర్‌కు ప్రజల మీద నమ్మకం లేక బ్రోకర్లకు డబ్బులు ఇచ్చి ప్రజలకు దావతులు, డబ్బులు ఇచ్చి మోసం చేయాలని చూస్తున్నారని ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో కెసిఆర్‌ను ఓడిస్తేనే తెలంగాణ బాగుపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు ఎకరానికి 24 వేల రూపాయలు సాయం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ చేస్తున్న సాయం పది వేలు మాత్రమేనన్నారు. రైతు పక్షపాతి ఎవరో గుర్తుంచుకుని ఓటు వేయాలన్నారు. బీజేపీ అధికారంలోకి వేస్తే వరికి కనీస మద్ధతు ధర 3,100 రూపాయలు చేస్తామన్నారు. మహిళలకు ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులది భూ కబ్జాల చరిత్ర అన్నారు. ఎన్నికలైపోగానే ఇద్దరూ ఒక్కటై కేసులు సెటిల్ చేసుకుంటారన్నారు. పేదల పక్షాలన పోరాటం చేస్తే తనపై కుట్ర పూరితంగా కేసులు పెట్టారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గొర్లు ఇస్తామని డబ్బులు తీసుకుని మోసం చేశారన్నారు. నేను ఆస్తులు సంపాదించినట్లు రుజువు చేస్తే అవన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరానికి ఆరు వేలు బ్యాంకులో జమ చేస్తుందన్నారు. చేనేత బంధు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి మోసం చేశారన్నారు. బీఆర్‌ఎస్ నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భూకబ్జాల సంగతి తేల్చుతానన్నారు.

# బిఆర్‌ఎస్ ప్రోద్బలంతోనే ఐటి దాడులు

- మాజీ ఐఎఎస్ గోయల్ నివాసం నుంచి డబ్బులు పంపిణీ
- రైతుబంధు పంపిణీతో బిఆర్‌ఎస్, బిజెపి బంధం తేలింది
- ఇసిని జేబుసంస్థగా వాడుకుంటున్న బిజెపి
- మీడియా సమావేశంలో రేవంత్ విమర్శలు



హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): మాజీ ఐఏఎస్ అధికారి ఏకే గోయల్ ఇంటి నుంచి వెయ్యి కోట్ల రూపాయల పంపిణీ జరిగిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇంకా ఆయన నివాసంలో రూ.300 కోట్లు ఉన్నాయన్నారు. ఇవన్నీ వదిలి కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటేనని వీరిద్దరి ఒప్పందం మేరకు ఇప్పుడు రైతుబంధుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అన్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ నుంచి సీఈఓ వికాస్ రాజ్‌కి వంద సార్లు కాల్ చేసినా ఎత్తలేద న్నారు. ఇద్దరం ఎంపీలం కలిసి వికాస్ రాజ్‌తో మాట్లాడడానికి ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదన్నారు. గోయల్ ఇంట్లో ఏం లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. వివేక్ కాంగ్రెస్‌లోకి రావడానికి సమన్వయం చేసిన వారిని ఈడీ ఇబ్బంది పెడుతోందన్నారు. మోదీ ప్రసంగాలకు, జరుగుతున్న తతంగాలకు పొంతన లేదన్నారు. వీర్లపల్లి శంకర్, బీర్ల అయిలయ్య లాంటి సామాన్యులకు మేం టికెట్ ఇచ్చామని రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రజాదర్బార్ పెడతాడో, జనతా బార్ పెడతాడో వాళ్ళకే తెలియాలన్నారు. వైన్ షాపులు, బెల్ట్ షాపులు పెట్టి ఉద్యోగాలు ఇచ్చామని చెప్తున్న ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందని రేవంత్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మోదీ మధ్య ఫెవికాల్ బంధం మరోసారి బయట పడిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోదీ జేసీబీ, క్రేన్ పెట్టి లేపినా బీఆర్‌ఎస్ లేవదన్నారు. ప్రభుత్వ సొమ్ముతో ప్రజల ఓట్లు కో కేసీఆర్ భావిస్తున్నారన్నారు. పదేళ్ల పాటు సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ పంచుకొని ఆస్తులు పంచుకున్నారన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకే బండి సంజయ్‌ని తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేశారన్నారు. సర్వేలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇంకా ఇందిరమ్మ ఇంట్లోనే ఉంటున్నాడని రేవంత్ విమర్శిస్తున్నాడన్నారు. కాంగ్రెస్‌కి పడే ఓట్లను చీల్చడానికి బీజేపీ, బీఆర్‌ఎస్ వ్యూహం రచిస్తున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ గెలిస్తే ఇదే చివరి రైతుబంధు అవుతుంది. కేసీఆర్ ఓటుకు పదివేలు పంచే ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధుకు అనుమతి తెచ్చుకున్న వాళ్ళు దళితబందు, బీసీ బందు, మైనారిటీ బందుకి అనుమతి ఎందుకు తెచ్చుకోలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో మా పోటీ ఈడీ, ఐటీ తోనే ఉంది. కాంగ్రెస్ నేతలపై ఈడీ దాడులు, గోయల్ ఇంటిపై దాడి, రైతుబంధు విషయంలో మోదీ, కేసీఆర్ స్నేహం స్పష్టంగా అర్థం అవుతోంది. జూన్ 2018 న రైతుబంధు మొదలైంది. 2018లో కేంద్రంతో ఒప్పందం చేసుకొని ఎన్నికలను ముందస్తుగా జరిపి రైతుబంధు వేశారు. పోలింగ్ కోసం లైన్‌లో నిలబడ్డ తర్వాత ఓటర్లకు డబ్బులు వేశారు.

## ప్రజానాడి



## కేసీఆర్‌లాంటి అహంకార సీఎం చరిత్రలో లేరు

### వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్,నవంబర్25 :** కేసీఆర్ అంతటి అహంకార ముఖ్యమంత్రి చరిత్రలో ఎవ్వరూ లేరని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆమె ట్విటర్ వేదికగా కేటీఆర్, కేసీఆర్‌లపై ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేస్తూ.. 'సీఎంను ప్రజలు కలవాల్సిన అవసరం ఏముందంటున్న కేటీఆర్ గారు.. అసలు మీకు జనం ఓటు వేయాల్సిన అవసరం ఏముంది? ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు సేవ చేయడానికా లేక గడీల్లో భోగాలు అనుభవించడానికా? నాడు మహానేత వైయస్ఆర్ గారు రచ్చ బండలో ప్రజల ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించి ప్రజా ప్రభుత్వానికి చిరునామాగా నిలిస్తే.. క్యాంప్ ఆఫీస్‌లోనే ప్రజా దర్బార్ పెట్టి ప్రతి సమస్యను వింటే.. నేడు కేసీఆర్ చేస్తున్నది నియంత పాలన.

# రాజకీయ నిరుద్యోగి రాహుల్‌గాంధీ

- యువతను రెచ్చగొట్టి, చిచ్చుపెట్టాలని చూస్తున్నారు
- 2,2,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం
- 1,60,083 నియామకాలు పూర్తిచేశాం
- 95 శాతం ఉద్యోగాలు స్థానిక బిడ్డలకే దక్కేలా జోనల్ వ్యవస్థ
- రాహుల్‌గాంధీపై మంత్రి కేటీఆర్ విమర్శలు
- త్వరలో హైస్పీడ్‌తో పరుగులు తీసే ర్యాపిడ్ రైల్
- హైదరాబాద్ నుంచి ఎక్కడికైనా గంటలో వెళ్లొచ్చు!
- రాబోయే పదేళ్లలో రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు
- బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్25 :** యువతను రెచ్చగొట్టి, వారి మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్న రాజకీయ నిరుద్యోగి రాహుల్‌గాంధీ అంటూ మంత్రి కేటీఆర్ విమర్శలు చేశారు. ఈ క్రమంలో రాహుల్‌గాంధీకి కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించి.. సవాల్ విసిరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి బీఆర్‌ఎస్ కార్యనిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నలు సంధించి.. సవాల్ విసిరారు. యువతను రెచ్చగొట్టి.. చిచ్చుబెట్టాలని చూస్తున్న రాజకీయ నిరుద్యోగి రాహుల్‌గాంధీ అని వ్యాఖ్యానించారు. దేశంలో గత పదేళ్లల్లో తెలంగాణ కంటే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రం ఏదైనా ఉందా అని సూటిగా ప్రశ్నించారు. తొమ్మిదిన్నరేళ్లలో 2,2,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 1,60,083 నియామకాలు పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వమని.. ఈ లెక్క తప్పని నిరూపించగలవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం వెలగబెట్టిన పదేండ్ల కాలంలో (2004-14) తెలంగాణలో భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని? కేవలం 10,116 మాత్రమే కాదా? ఇదేనా నిరుద్యోగులపై ప్రేమ అంటూ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వం ఏడాదికి సగటున నింపిన కొలువులు 16, 850.. అదే కర్ణాటకలో 100 రోజుల్లో 2.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న ప్రగల్భాలు ఏమయ్యాయని నిలదీశారు. 6 నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెపుతావా.. వాగ్దానం చేసి యువతను వంచించలేదా.. మీరు రాజ్యం ఏలుతున్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్‌లో ఉద్యోగాల భర్తీ హామీ మరిచి నిరుద్యోగులను ముంచింది నిజం కాదా అంటూ ఎదురుదాడి చేశారు. అదే కాంగ్రెస్ హయాంలో ఏటా ఇచ్చింది కేవలం 1012 జాబులు! ఇదీ మీకూ మాకూ ఉన్న తేడా మీరొచ్చి మాకు సుద్దులు చెబితే ఎట్లా అంటూ కేటీఆర్ విమర్శించారు. జీవితం లో ఎప్పుడైనా ఉద్యమం చేశావా? ఉద్యోగం చేశావా? యువత ఆశలు ఆకాంక్షలు తెలుసా? పోటీ పరీక్షలు రాసినవా? ఇంట ర్వ్యూకు వెళ్లావా? ఉద్యోగార్థుల ఇబ్బందులు ఏమన్నా అర్థమైత యా రాహుల్ గాంధీ అని ధ్వజమెత్తారు. 95 శాతం ఉద్యోగాలు స్థానిక బిడ్డలకే దక్కేలా కొత్త జోనల్ వ్యవస్థ తీసుకొచ్చిన నిబద్ధత మాది.. మా కొలువులు మాకే దక్కాలన్న ఉద్యమస్ఫూర్తి నిలబెట్టి నియామకాల నినాదం నిజం చేసిన వాస్తవాన్ని కాదనగలవా రాహుల్ అని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### కంటెయినర్‌ను ఢీకొన్న ఆర్టీసి బస్సు

**రంగారెడ్డి,నవంబర్25 :** రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. జిల్లాలోని మొయినాబాద్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న మహ్మద్ గౌస్ అక్కడికక్కడే మృతి చెందగా.. అబ్దుల్ రహీమ్ అనే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేతిరెడ్డి పల్లిలో ఉన్న ఫ్యాన్ షాప్ కట్టేసి ఇంటికి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహ్మద్ గౌజ్, అబ్దుల్ రహీమ్ ఇద్దరు స్నేహితులుగా తెలుస్తోంది. మరోఘటన కూడా ఇదే జిల్లాలో జరిగింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండలం నందిగామ వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. వేగంగా దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కంటైనర్ ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో డ్రైవర్ తో పాటు ప్రయాణికులకు తీవ్రగాయాయ్యాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్‌ఎస్‌కు అనుకూలంగా బిజెపి విధానాలు

### హంగ్ వస్తే బిఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చేలా చర్యలు

### కాంగ్రెస్‌కు తమ మద్దతు ఉంటుందన్న సీతారం ఏచూరి

**హైదరాబాద్,నవంబర్25 :** దేశ వ్యాప్తంగా బీజేపీ ఓటమి కోసమే తమ పోరాటమని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. తెలంగాణలో బిఆర్ఎస్‌కు మద్దతుగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. హంగ్ ఏర్పడితే మద్దతు ఇచ్చి బిఆర్ఎస్‌ను ప్రభుత్వంలో కూర్చోబెట్టే ప్రణాళికలు చేస్తోందని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా యువతకు ఉపాధి లేదని.. ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో బీజేపీ కష్టకాలంలో ఉందన్నారు. మధ్యప్రదేశ్‌లో కొంత బలం ఉన్నా... ఫలితాల్లో మాత్రం కనిపించకపోవచ్చని తెలిపారు. సుప్రీంకోర్టు, ఎలక్షన్ కమిషన్, ఈడీ, సీబీఐ బీజేపీ చేతిలో బంది అయ్యాయని ఆరోపించారు. బాధ్యత లేకుండా బీజేపీ పాలన నడుస్తోందని విమర్శించారు. ఉత్తరాఖండ్ టన్నెల్ ఘటనపై అకౌంటబిలిటీ కనిపించడం లేదన్నారు. ఉత్తరాఖండ్‌లో టన్నెల్‌కు ఎవరు అనుమతి ఇచ్చారో... ఆ ఘటనకు బాధ్యత ఎవరు వహించాలని ప్రశ్నించారు.ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనకు మోడీ పాల్పడుతున్నారని అయినా ఈసీఐ నోటీసులు ఇవ్వదన్నారు. తెలంగాణలో సీపీఎం ఒంటరిగా బరిలో ఉన్నా నష్టం లేదు అనే భావనలో కాంగ్రెస్ ఉందన్నారు. యాంటి బీజేపీగా అందరినీ ఏకం చేస్తానని చెప్పిన కేసీఆర్ ఒంటరిగా పోటీ చేస్తున్నారన్నారు. హంగ్ వస్తే కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు ఉంటుందని... ఇండియా కూటమిలో ఇప్పటికే ఉన్నామని చెప్పుకొచ్చారు. సీపీఎం ఖమ్మం జిల్లాలో పోటీ చేయకుండా పొత్తులు అనేది అసంభవమని సీతారాం ఏచూరి తేల్చిచెప్పారు.

## సౌమ్య విశ్వనాథన్ హత్య కేసులో నలుగురికి జీవితఖైదు

**న్యూఢిల్లీ,నవంబర్25 :** టీవీ జర్నలిస్ట్ సౌమ్య విశ్వనాథన్ హత్య కేసులో నలుగురు దోషులకు జీవితఖైదు విధించింది ఢిల్లీలోని ఓ న్యాయస్థానం. ఐదో దోషికి మూడేళ్ల జైలు శిక్ష విధించింది. జీవితఖైదు పడ్డ రవి కపూర్, అమిత్ శుక్లా, బల్జీత్ మాలిక్, అజయ్ కుమార్?కు రూ. 1.25 లక్షల చొప్పున జరిమానా సైతం విధించారు అడిషనల్ సెషన్స్ జడ్జి రవీంద్ర కుమార్ పాండే. ఐదో దోషి అజయ్ సేఠీకి రూ. 7.25లక్షలు ఫైన్ విధించారు. దోషులు చెల్లించే రూ. 12 లక్షలు బాధితురాలి కుటుంబానికి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ హత్యను అత్యంత అరుదైన ఘటనగా భావించడం లేదని, అందుకే ఉరి శిక్ష విధించడం లేదని న్యాయమూర్తి పేర్కొన్నారు.ప్రముఖ ఆంగ్ల టీవీ ఛానల్?లో పనిచేసే సౌమ్య 2008 సెప్టెంబర్ 30న హత్యకు గురయ్యారు. తెల్లవారుజామున 3 గంటలకు కారులో ఆఫీస్ నుంచి ఇంటికి తిరిగివెళ్తున్న క్రమంలో ఢిల్లీలోని నెల్సన్ మండేలా మార్గ్?లో దుండగులు ఆమెను అడ్డగించారు. దోపిడీకి యత్నించి.. ఆమెపై కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ కాల్పుల్లో ఆమె ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఈ కేసులో ఐదుగుర్ని అరెస్ట్ చేయగా 2009 మార్చి నుంచి వారు జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. అప్పటి నుంచి దీనిపై సుదీర్ఘ విచారణ జరగ్గా.. అక్టోబర్ 18న నిందితులందరినీ దోషులుగా తేల్చుతూ ఢిల్లీ కోర్టు తీర్పు ఇచ్చింది. నాటు తుపాకీతో కాల్పులు.. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం.. రవి కపూర్ తన వెంట తెచ్చుకున్న నాటు తుపాకీతో సౌమ్యపై కాల్పులు జరిపాడు. అమిత్ శుక్లా, అజయ్ కుమార్, బల్జీత్ మాలిక్.. సౌమ్య స్వామినాథన్? వెంట ఉన్నారు. రాబరీ కోసం వారు ఉపయోగించిన కారును.. ఐదో నిందితుడు అజయ్ సేఠీ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీంతో.. హత్య నేరం కింద నలుగురికి, నేరానికి సహకరించినందున అజయ్ సేఠీకి శిక్ష విధిస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది.న్యాయం కోసం తాను 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్నానని విచారణ సమయంలో సౌమ్య తల్లి మాధవి విశ్వనాథన్ పేర్కొన్నారు. అయితే, శిక్షపట్ల తాను సంతృప్తిగా లేనని తీర్పు అనంతరం మీడియాతో చెప్పారు. 'నేను సంతృప్తి చందలేదు. కానీ, ఇది మంచికేనని మాత్రం చెప్పగలను. చేసిన పనులకు ప్రతిఫలం అనుభవించాల్సి ఉంటుందనే సందేశం సమాజానికి ఇచ్చినట్లైంది' అని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందే

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలి

### 370 ఆర్టికల్ ని కాంగ్రెస్ అడ్డుకుంది

### పటాన్ చెరు ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

**పటాన్‌చెరు,నవంబర్25 :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం.. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసారి కేసీఆర్ సర్కారుని ఇంటికి పంపాలా వద్దా.. 2024లో మోదీని మరోసారి ప్రధాని కావాలా వద్దా అని అన్నారు. రామప్ప దేవాలయంలోని రుద్రేశ్వరస్వామికి నమస్కరించి చెబుతున్నా.. 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామమందిరం నిర్మాణాన్ని అడ్డుకుందని ఆరోపించారు. 2019లో రామమందిర నిర్మాణానికి శంకుస్థాపన చేసి 2021లో విగ్రహ ప్రతిష్టపన చేశారన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలని.. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని అమిత్ షా అన్నారు. 370 ఆర్టికల్ ని కాంగ్రెస్ అడ్డుకుంది.. అయినా మోడీ సర్కారు ఆర్టికల్ ని రద్దు చేసిందని తెలిపారు. పాకిస్తాన్ గడ్డపై సర్జికల్ స్ట్రైక్ చేసి వెన్నులో వణుకు పుట్టించిందని పేర్కొన్నారు. కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశారని అమిత్ షా ఆరోపించారు. పటాన్ చెరు ఎమ్మెల్యే 2000 ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను కేసీఆర్ నట్టేట ముంచారు.. నిరుద్యోగులకు భృతి ఏమైందని ప్రశ్నించారు. 2.50 కోట్ల మందికి కేంద్రం ఉద్యోగాలు ఇచ్చినా, ఎక్కడ పేపర్ లీక్ కాలేదు.. తెలంగాణలో మాత్రం ప్రతి పేపర్ లీకులు అవుతున్నాయని దుయ్యబట్టారు. ఇదిలా ఉంటే.. కాంగ్రెస్ కి ఓటేస్తే బీఆర్ఎస్ కి వేసినట్టేనని అమిత్ షా తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి 12 మంది బీఆర్ఎస్ లోకి వెళ్లిపోయారన్నారు. మరోవైపు.. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు తగ్గించి మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు పెంచారని అమిత్ షా పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. అంతేకాకుండా.. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ కి ఓట్లు అడిగే అర్హత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని అమిత్ షా విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా.. ఎస్సీ వర్గీకరణకి కట్టుబడి ఉన్నామన్నారు. తొలి క్యాబినెట్ లోనే పెట్రోల్, డీజిల్ ధరల్ని తగ్గిస్తామని చెప్పారు. రైతులకు ఎకరాకు 25 శాతం ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తాం.. ప్రజారోగ్యం కోసం 10 లక్షల భీమా కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా.. ఒక్క ఓటు పటాన్ చెరు బీజేపీ అభ్యర్థికి.. మరో ఓటు మోడీకి వేయండని అమిత్ షా తెలిపారు.

## ఇసుక దోపిడీలో జగన్ ప్రమేయం

టిడిపి నేత నక్కా ఆనంద్ బాబు విమర్శ

**అమరావతి,నవంబర్25 :** తెర ముందు తమ్ముడు, తెర వెనుక అన్న అన్నట్లుగా రాష్ట్రంలో ఇసుక దోపిడీకి ముఖ్యమంత్రి జగన్ తెర లేపారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ముఖ్యమంత్రి పేషీ ఆధ్వర్యంలో జరిగే ఇసుక కుంభకోణంలో తెర ముందు ముఖ్యమంత్రి సోదరుడు అనిల్ ఉంటే, తెర వెనుక జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ నాలుగున్నరేళ్లలో సాగిన ఇసుక దోపిడీ ఒక ఎత్తైతే.. వచ్చే ఆరు నెలలు సాగే దోపిడీ మరో ఎత్తనీ అన్నారు. టెండర్ డాక్యుమెంట్‌లో ఏముందో కూడా తెలుసుకోవటానికి వీలులేకుండా చేశారని విమర్శించారు. ఇసుక టెండర్‌లో దేశం ఎక్కడా లేని విధంగా 29.5 లక్షల రూపాయల ధర నిర్ణయించడం దోపిడీ కాక మరేంటని నక్కా ఆనంద్ బాబు ప్రశ్నించారు.

# ఖమ్మంలో ప్రియాంక భారీ రోడ్‌షో

- భారీగా తరలి వచ్చిన ప్రజలు

ఖమ్మం,నవంబర్25 : జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ వద్ద ప్రియాంక గాంధీ రోడ్ షో విజయవంతంగా జరిగింది. అశేష ప్రజానీకం ప్రియాంకకు ఘనస్వాగతం పలికింది. పాలేరు నియోజకవర్గం పెద్ద తండా వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రియాంక తెలుగులో మాట్లాడారు. మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి అంటూ పదే పదే తెలుగులో ప్రసంగించారు. జై తెలంగాణ అంటూ తెలుగులో నినదించారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అశేషజనవాహిని హర్షధ్వానాల నడుమ ప్రియాంకా గాంధీ ప్రసంగం కొనసాగింది. ప్రియాంక గాంధీ ప్రసంగాన్ని భట్టి విక్రమార్క తెలుగులో వివరించారు.మీరు చూపించిన అభిమానానికి ధన్యవాదాలు. కేసీఆర్ మీకు ఉద్యోగాలు ఇచ్చాడా. కేసీఆర్ కుటుంబాలకు ఉద్యోగాలు వచ్చాయి. మీకు ఉద్యోగాలు కావాలా?. బీఆర్ఎస్‌ను తప్పించండి మీకు ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి. తెలంగాణ రాష్ట్ర రైతులు, ఆడబిడ్డలు, యువత ఈ రాష్ట్రాన్ని తెచ్చుకుంది. మీ అందరికీ ఒక కల ఉంది ఆ కల నెరవేరాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి. 10 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను భ్రష్టు పట్టించింది. ఎక్కడెక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందో అక్కడ ఉద్యోగాలు వచ్చాయి... ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు. మీరందరూ ఎలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలంటే అందరికీ ఉద్యోగాలు, ఇళ్ళు, వచ్చే ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలి. అలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే రైతుల రుణాలు మాఫీ అవుతాయి. శక్తివంతమైన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మిమ్మల్ని కోరుతున్నా. భారీ మెజారిటీతో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలి. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి. పొంగులేటి శ్రీనివాస రెడ్డిని , తుమ్మల నాగేశ్వరరావును , భట్టి విక్రమార్కను భారీ



మెజారిటీతో గెలిపించండి' అని ప్రజలను ప్రియాంక కోరారు. అవినీతి కెసిఆర్ పాలనను అంతమొందించాలన్నారు.

# నిజామాబాద్‌లో బిఆర్‌ఎస్‌కు బిగ్ షాక్

### పార్టీకి మండవ వెంకటేశ్వర రావు గుడ్‌బై

### నేడు రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నిజామాబాద్,నవంబర్25 : ఎన్నికలకు నాలుగు రోజుల ముందు నిజామాబాద్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేత మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. శనివారం బోధన్‌లో రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. గతంలో కెసిఆర్ పిలుపుతో బిఆర్ఎస్‌లో చేరినా ఆయనకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీలో మండవ వెంకటేశ్వరరావు పలు కీలక పదవులు చేపట్టారు. గత ఎన్నికలకు ముందు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేతల ఆహ్వానం మేరకు మండవ పార్టీ కండువా కప్పుకోనున్నారు. మండవ వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి ఎక్సైజ్ శాఖ, విద్యా శాఖ, భారీ నీటిపారుదల శాఖల మంత్రిగా పని చేశారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోంది. ఇతర పార్టీలకు చెందిన నేతలు చాలా మంది హస్తం పార్టీకి క్యూకడుతున్నారు. శుక్రవారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరగా.. మరో మాజీ మంత్రి కారు దిగి హస్తం గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన హస్తం పార్టీలో చేరతారు.



గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన మండవ వెంకటేశ్వరరావు.. అప్పట్నుంచి ఆ పార్టీలోనే ఉన్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేదని ఆయన గతకొంతకాలంగా కారు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. నిజామాబాద్ జిల్లాలో సెటిలర్ల ఓట్లపై మండవ ప్రభావం చూపే అవకాశం ఉంది. నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడలో సెటిలర్ల జనాభా ఎక్కువ. సెటిలర్లకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తారని మండవకు పేరుంది. దీంతో సెటిలర్లు కాంగ్రెస్ వైపు చూసే అవకాశముంది.మండవ వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1985లో తొలిసారి పోటీ చేసి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1995లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా, 1997లో నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖమంత్రిగా పని చేశారు. మండవ వెంకటేశ్వరరావు 1999 ఎన్నికల్లో గెలిచిన తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా మూడేళ్ల పాటు పని చేసి, 2002లో విద్యాశాఖ మంత్రిగా భాద్యతలు నిర్వహించాడు. ఆ తర్వాత 2004 టీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం గంగారెడ్డి చేతిలో ఓటమి పాలయ్యాడు. 2008 (ఉప ఎన్నిక) 2009, 2010 ఎన్నికల్లోనూ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. 2019లో టీఆర్ఎస్ (ఇప్పుడు బీఆర్ఎస్) పార్టీలో చేరారు. తాజాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు.

## దేశవ్యాప్త ధర్నాలకు పిలుపు

### విజయవాడ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖపట్టణం,నవంబర్25 :** దేశ వ్యాప్త కార్మిక, రైతు సంఘాల పిలుపుమేరకు ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాకు వందలాదిగా కదిలి రావాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం గోడ పోస్టర్ లంకెలపాలెం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ధరలు నియంత్రించాలని ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జివిస్టి రద్దు చేయాలన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పై ఎక్సైజ్ పనులు గణనీయంగా తగ్గించాలన్నారు రైల్వే రాయితీలు పునరుద్దరించాలి అని డిమాండ్ చేశారు ప్రజా పంపిణీ పథకాన్ని విస్తృతం చేసి ఆహార భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలన్నారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుగా నిలిపివేయాలని అన్నారు. రైతులు పండించే పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలని అన్నారు స్కీం వర్కర్లకు అసంఘటితపరంగా కార్మికులకు సమగ్ర సామాజిక భద్రత కల్పించాలని ఫార్మాసిటీలో కార్మిక చట్టాలు అమలు చేయాలని, కార్మిక చట్టాల సవరించే మోడీ విధానాలను నశించాలని కోటి అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వాలు ఈ విధానాలను అనుసరించడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతులు ఐక్య పోరాటాలు పెరగాలని అన్నారు. ఈ దశలో విజయవాడలో జరిగే మహాధర్నా లోరైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోటి కోరారు రైతుల పోరాటాలకు తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆ సందర్భంలో కార్మికులకు కనీస వేతనం నెలకు 26000 నిర్ణయించి అమలు చేయాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ ఉప సవరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, సిఐటియు మండల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం రమణి, సిఐటియు నాయకులు టి.సంతోష్ ఎం.సంతోష్ కుమార్, కొండలరావు, స్వాతి, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# 6 గ్యారెంటీలు తప్పనిసరిగా అమలుచేస్తాం

### ప్రజల బాధలను కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదు

### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ ఆలోచన

### మధిర కాంగ్రెస్ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ

**మధిర,నవంబర్25 :** ప్రజల బాధలను కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదని.. తెలంగాణ సంపదను పంచుకోవడంలోనే ఆ పార్టీ నేతలు నిమగ్నమయ్యారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దేశంలో ప్రజలే నాయకులని.. ప్రజల కంటే తాము అతీతులం అన్నట్లు మోదీ, కేసీఆర్ భావిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని సోనియా గాంధీ తనతో చెప్పారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. బలమైన ప్రభుత్వం వచ్చి ఉంటే.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరేవన్నారు. రాష్ట్ర సంపదను ప్రజలకు పంచే ప్రభుత్వం వస్తుందని ప్రజలు ఆశపడ్డారని.. కానీ అలా జరగలేదని విమర్శించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు తప్పనిసరిగా అమలు చేసే బాధ్యత తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పేదలు ఇళ్లు కట్టుకునేందుకు డబ్బులు ఇస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఆ హామీని నెరవేర్చలేదని ప్రియాంక గాంధీ విమర్శించారు. ప్రజల బాధలను కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. తెలంగాణ సంపదను పంచుకోవడంలోనే ఆ పార్టీ నేతలు నిమగ్నమయ్యారని దుయ్యబట్టారు. దేశంలో ప్రజలే నాయకులని.. ప్రజల కంటే అతీతులు అన్నట్లు మోదీ, కేసీఆర్ భావిస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే రైతులకు రుణమాఫీ చేస్తామన్న కేసీఆర్ హామీ నెరవేరలేదని.. రాష్ట్రంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర ధరల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అన్ని పెద్ద ప్రాజెక్టుల్లో అవినీతి..: ప్రజా సమస్యల పరిష్కారం కోసం



కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తోందని ప్రియాంక పేర్కొన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ వల్ల నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని.. తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన విద్యార్థుల భవిష్యత్ ఏంటని ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగాలు లేవన్న ఆమె.. ప్రత్యేక రాష్ట్రం వల్ల కేసీఆర్ కుటుంబసభ్యులు మాత్రమే బాగుపడ్డారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉన్న పెద్ద ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని.. కమీషన్ల పేరుతో ప్రాజెక్టుల్లో భారీ అవినీతి చేశారని ఆరోపించారు. బీఆర్?ఎస్? నేతలకు వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆ పార్టీ నేతలు కృషి చేయరని మండిపడ్డారు. నిన్న రాత్రి సోనియాగాంధీతో మాట్లాడాను. ఎక్కడున్నావు అని నన్ను సోనియా అడిగారు. హైదరాబాద్‌లో ఉన్నా.. రేపు మధిర వెళ్తాను అని చెప్పాను. తెలంగాణ కోసం ప్రజలు ఎంతగా పోరాడారో నాకు తెలుసు అని సోనియా చెప్పారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేశారని అన్నారు. బలమైన ప్రభుత్వం వచ్చి ఉంటే.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరేవి. తెలంగాణ సంపదను ప్రజలకు పంచే ప్రభుత్వం వస్తుందని ప్రజలు ఆశపడ్డారు. కానీ అలా జరగలేదు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు తప్పనిసరిగా అమలు చేసే బాధ్యత తీసుకుంటాఅని అన్నారు.

# ఇరిగేషన్ స్కీమ్‌లను కేసీఆర్ ఇరిగేషన్ స్కామ్‌లు చేశారు

- తెలంగాణ ప్రజల్లో బీజేపీపై నమ్మకం పెరుగుతోంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయి
- మహేశ్వరం బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో మోదీ

**మహేశ్వరం,నవంబర్25 :** ఇరిగేషన్ స్కీమ్‌లను కేసీఆర్ ఇరిగేషన్ స్కామ్‌లు చేశారని పీఎం మోదీ దుయ్యబట్టారు. అలాగే తెలంగాణ ప్రజల్లో బీజేపీపై నమ్మకం పెరుగుతోందని హర్షించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని తుక్కుగూడలో జరిగిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో మోదీ పాల్గొన్నారు. తెలంగాణలో బీజేపీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని.. ఇక్కడి ప్రజల్లో తెలివితేటలు పుష్కలంగా ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీఆర్ఎస్ అవినీతి వల్ల ప్రజల సామర్థ్యాలు వెలుగులోకి రాలేదని ఆవేదన చెందారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని తుక్కుగూడలో జరిగిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభ లో మోదీ పాల్గొని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గతంలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను దుబ్బాక, హుజూరాబాద్, జీహెచ్ఎంసీలలో ప్రజలు తిప్పికొట్టారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు అని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే బీఆర్ఎస్‌కు వేయడమే అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్తారని చెప్పారు. కానీ బీజేపీ అలాకాదు.. తెలంగాణలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ లక్ష్యమంటూ.. మహేశ్వరం ప్రజలకు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు స్వార్థ పార్టీలని.. సమాజ విరోధులు అని పీఎం మోదీ ధ్వజమెత్తారు. మోదీని తిట్టడమంటే కేసీఆర్‌కు మహాఇష్టం.. ఇరిగేషన్ స్కీమ్‌లను కేసీఆర్ ఇరిగేషన్ స్కామ్‌లు చేశారని దుయ్యబట్టారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తే బీసీ వ్యక్తి సీఎం అవుతారని స్పష్టం చేశారు. మాదిగల వర్గీకరణకు కొత్తగా కమిటీని ఏర్పాటు చేశామని.. బీజేపీ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాలకు లాభం చేకూరుతుందని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సరైన సమయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం జీతాలు ఇవ్వలేకపోతోందని విమర్శలు చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తే పెట్రోల్, డీజిల్‌పై ఉన్న వ్యాట్‌ను తగ్గిస్తామని ప్రధాని మోదీ మాటిచ్చారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని కోరారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా



రైతుల ఖాతాల్లో రూ. 3 లక్షల కోట్లు జమ చేశామని హర్షించారు. రైతులకు రూ. 300లకే యూరియా బస్తా ఇస్తున్నామని.. తెలంగాణ రైతుల కోసం బాయిల్డ్ రైస్ కొంటున్నామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్‌కు కార్బన్ సర్కార్‌లా పని చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు కావాలంటే బీజేపీకు ఓటు వేయాలని.. మహేశ్వరం సభకు విచ్చేసిన సభికులను ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు.

## క్యాష్ ఫర్ క్వేరీ కేసులో మొదలైన సీబీఐ విచారణ

**న్యూఢిల్లీ,నవంబర్25 :** పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు వ్యాపారవేత్త నుంచి డబ్బులు తీసుకుంది టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా తన పార్లమెంట్ లాగిన్ వివరాలను వేరే వారితో పంచుకున్నట్లు వెల్లడైంది. దీనిపై ఇప్పటికే పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ విచారణ జరిపింది. మహువాను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని సిఫారసు చేసింది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ఆరోపణలతోఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఇదిలా ఉంటే ఇటీవల లోక్‌పాల్ మహువా మొయిత్రాపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని ఆదేశించింది. ఈ మేరకు తాజాగా మహువాపై సీబీఐ విచారణ ప్రారంభమైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ విచారణ ఆధారంగా ఎంపీపై క్రిమినల్ కేసు పెట్టాలా..? వద్దా..? అనేది సీబీఐ నిర్ణయించనుంది. ప్రాథమిక విచారణలో సీబీఐ ఒక నిందితుడిని అరెస్ట్ చేయదు, కానీ సోదాలు నిర్వహించవచ్చు, సమాచారాన్ని కొరవచ్చు, పత్రాలను పరిశీలించవచ్చు దీంతో పాటు మహువా మొయిత్రాను ప్రశ్నించవచ్చు. లోక్‌పాల్ ఆదేశాల మేరకు విచారణ ప్రారంభించిన సీబీఐ, నివేదికను ఆ సంస్థకే ఇవ్వనుంది. పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్రమోడీ, అదానీ గ్రూపును టార్గెట్ చేస్తూ మహువా మొయిత్రా ప్రశ్నలు అడిగింది. దీని కోసం ఆమె వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి డబ్బులు తీసుకుందనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు దర్శన్ హీరానందనీ పార్లమెంట్ ఎథిక్స్ ప్యానెల్‌కి సమర్పించిన అఫిడవిట్‌లో డబ్బులు ఇచ్చినట్లు వెల్లడించారు. దీనిపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే లోక్ సభ స్పీకర్కి లేఖ రాశారు. ఆమె లాగిన్ వివరాలను ఇతర వ్యక్తులతో పంచుకుందని ఐటీ మినిష్టర్‌కి ఫిర్యాదు చేశారు. అయితే మొదటి నుంచి ఈ వివాదానికి దూరంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్, ఆ పార్టీ అధినేత్రి సీఎం మమతా బెనర్జీ దీనిపై ఇటీవల స్పందించారు. కావాలనే ప్లాన్ చేసి మహువాను పార్లమెంట్ నుంచి బహిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని, అలా చేస్తే వచ్చే ఎన్నికల్లో ఆమెకే ప్లస్ అవుతుందని, ఆమె విజయావకాశాలు మరింత మెరుగుపడుతాయని అన్నారు.

## తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది

### రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై ఒకలక్ష నలభైవేల అప్పు

### తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారు

### నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### ఆమనగల్ బహిరంగ సభలో మల్లికార్జున ఖర్గే

**ఆమనగల్,నవంబర్25 :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై ఒక లక్ష నలభై వేల అప్పు చేశాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇవ్వడం జరిగిందని.. కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ పేదరికాన్ని నిర్మూలించాలని భూ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మరోవైపు.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఆయన చెప్పారు. భారతదేశంలో నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు నిత్యావసర ధరలు పెంచి ప్రజలకు మోసం చేస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు చదువు కోసం 5లక్షలు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తామన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం లాగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఖర్గే అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు అనేక హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పిస్తా అన్నాడు, ప్రతి ఒక్కరి అకౌంటులలో 15లక్షల రూపాయల వేస్తానని అన్నారు.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ప్రజలలో ఉండకుండా ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా.. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమైపోయింది

- తెలంగాణలో ప్రజల సంపూర్ణ కల సహకారం కాలేదు
- ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ మీకు తోడుగా ఉంది
- మీ కలలు కూడా సహకారం చేసింది మేమే
- కంప్యూటర్ నమోదు పేరుతో భూములన్ని ధరణిలో నమోదు
- అ భూములను ఎలా లాక్కోవాలని కేసీఆర్ చూస్తున్నారు
- కాళేశ్వరంలో అవినీతి ప్రతి రూపాయిని మళ్లీ మీకు జేబులో పెడతాం
- వేములవాడ ప్రచారంలో రాహుల్ గాంధీ

**వేములవాడ,నవంబర్25 :** సాధించుకున్న తెలంగాణలో ప్రజల సంపూర్ణ కల సహకారం కాలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. శనివారం రాహుల్ గాంధీ వేములవాడలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ మీకు తోడుగా ఉంది. మీ కలలు కూడా సహకారం చేసింది మేమే. కంప్యూటర్ నమోదు పేరుతో భూములన్ని ధరణిలో నమోదు చేస్తూనే.. 24 గంటలు భూములను ఎలా లాక్కోవాలని కేసీఆర్ చూస్తున్నారు' అని అన్నారు. మీ జేబులోని లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. పిల్లర్లు కుంగి పోతున్నాయి. ఇందులో అవినీతి జరిగిన ప్రతి రూపాయిని మళ్లీ మీకు జేబులో పెడతాం. అలాగే.. 'ఇప్పుడు తెలంగాణలో దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణకు మధ్య కొట్లాట జరుగుతోంది. దేశంలో ప్రధానమంత్రి మోదీ%౹ా% రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఈ పదవుల్లోనే శాశ్వతంగా ఉండాలని ఆలోచిస్తున్నారు. ఇక్కడ ముందు వరుసలో మాకు బీఆర్ఎస్ పార్టీ పోటీగా ఉంటే%౹ా% దాని వెనకాల బీజేపీ, ఎంఐఎం ఉంది. దేశంలో బీజేపీ పార్టీ వెనకాల బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పనిచేస్తున్నాయి. ఈ పార్టీలన్నీ మాకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. అస్సాం, మహారాష్ట్ర, గుజరాత్ లాంటి ఇతర రాష్ట్రాల్లోనూ ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందో అక్కడ మాకు వ్యతిరేకంగా ఎంఐఎంను దింపి ఓట్లను చీల్చుతున్నారు. నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన వారిపై సీబీఐ ఈడీ కేసులు నమోదు అవుతాయి. నామీద కూడా సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసి అర్ధరాత్రి రెండు గంటల వరకు విచారణ జరిపారు. నా ఇంటిని, తాళాలను కూడా లాక్కున్నారు. నామీద అక్రమ కేసులు పెట్టి పార్లమెంటు నుండి బయటకు పంపారు. దేశంలోని ప్రతి పేదవాడి గుండెల్లో నాకు నివాసం ఉందని సంతోషంగా ఇంటి తాళాలు ఇచ్చి వేశాను. కేసీఆర్ మీద సీబీఐ, ఈడీ కేసులు ఎందుకు నమోదు అవుతలేవో ప్రజలు తెలుసుకోవాలి. కేసీఆర్, నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అవసరమైన ప్రతి సందర్భంలో మద్దతు ఇస్తున్నారు. ఇందులో భాగంగానే జీఎస్టీ, నోట్ల రద్దు, రైతు చట్టాలు వాటిపై చట్టసభల్లో మద్దతు తెలపడమే నిదర్శనం. మీతో నాకు రాజకీయ సంబంధమే కాదు.. కుటుంబ-రక్త సంబంధం కూడా ఉంది. మా నాయనమ్మ ఇందిరా గాంధీ నుండి మొదలుకొని మా నాన్న రాజీవ్ గాంధీ వరకు మీతో ఉన్న సంబంధమే నాకు ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అయిపోయింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన గ్యారెంటీలన్నింటినీ మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చట్టబద్ధతను కల్పించి ప్రతి సంక్షేమ పథకాన్ని పేదలకు అందిస్తాం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## ఆంధ్రాకు వచ్చే ముందు మోడీ క్షమాపణ చెప్పాలి

### సిపిఎం నేత శ్రీనివాసరావు విమర్శలు

**విజయవాడ,నవంబర్25 :** ప్రధాని మోడీ ఏ ముఖం పెట్టుకొని తిరుపతికి వస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ప్రశ్నించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల సాక్షిగా ఏపీకి అన్యాయం చేసిన ప్రధాని రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలంటున్నారని.. అంటే బుల్డోజర్ పాలన కావాలా అని నిలదీశారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ బీజేపీని ఏ నాడైనా ప్రశ్నించారా అని అడిగారు. బీజేపీ ఇస్తున్నవి పాచిపోయిన లడ్డూలు అని విమర్శించి ఇప్పుడు ఎందుకు బీజేపీకి వంత పాడుతున్నారన్నారు. పవన్ పాచిపోయిన లడ్డూలు తెచ్చి తిరుపతి వెంకన్న ముందు పెట్టి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా అంశంలో ప్రధానిపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నయ్య కాంగ్రెస్‌కు అమ్మేస్తే.. పవన్ కళ్యాణ్ పార్టీని ఆర్ఎస్ఎస్‌కు అమ్ముతావా అని అన్నారు. జన సైనికులను పవన్ కళ్యాణ్ మోసం చేస్తున్నారని.. జన సైనికులారా పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించాలని అని శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీలో ఆమోదించిన తీర్మానాలను తెలియజేసేందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆదివారం ఆంధ్రప్రదేశ్ పర్యటన చేయనున్నారని తెలిపారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత మాది

- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత మాది
- 370 ఆర్టికల్ మొదలు అన్ని హామీలు నెరవేర్చాం
- పసుపుబోర్డు, గిరిజన వర్సిటీ ఇచ్చాం
- మీ అండదండలతోనే ఇవన్నీ చేయగలిగాం
- బిఆర్ఎస్ అవినీతిని తరిమి కొట్టాలి
- కామారెడ్డి సభలో ప్రధాని మోడీ పిలుపు



**కామారెడ్డి,నవంబర్25 :** ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిన సత్తా బిజెపిదని ప్రధాని మోడీ అన్నారు. తెలంగాణ లోనూ బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారు. కామారెడ్డి సభలో మాట్లాడుతూ కెసిఆర్ అవినీతిని అంతమొందిం చేందుకు ఇక్కడా ఓడించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అవినీతికి చరమగీతం పాడాలన్నారు. వాగ్దానం ఇచ్చామంటే అమలు చేసి తీరుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని చెప్పారు. కామారెడ్డి నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి ప్రజలకు మంచి అవకాశం దక్కిందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య వంటి విషయాల్లో చిత్తశుద్దిని చాటుకున్నామని అన్నారు. గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టామన్నారు. నిజామబాద్‌కు పసుపుబోర్డు ఇచ్చామని గుర్తు చేశారు. మాదిగల సమస్యలు ప్రస్తావిస్తూ వారికి కూడా పరిష్కారం చూపుతామని అన్నారు. ఇకపోతే టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారిందని, యూపీఏ కాస్త ఇండియా కూటమిగా మారిపోయిందని విమర్శించారు. ఇక్కడ జన ప్రవాహం కనిపిస్తోందని, దీన్ని బట్టి ప్రజలు కెసిఆర్‌పై ఎంతగా వ్యతిరేకతతో ఉన్నారో అర్థం చచేసుకోవ చ్చున్నారు. తొమ్మిదేళ్ల వారి పాలనపై ప్రజలు విసిగిపోయారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ నుంచి విముక్తి కోరుతున్నారు. ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మా విధానాలు ఉన్నాయి. నేను ఇచ్చే మాటలే గ్యారంటీ. దేశానికి బీసీని ప్రధాని చేసింది కూడా బీజేపీనే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఎప్పుడు డబ్బులు అవసరమైనా అప్పుడు నీటి పారుదల పథకాలు పెట్టుకున్నారు. ప్రజాధనం అంతా కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వెళ్ళిందని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. ఆదివారం, సోమవారం కూడా ప్రచారం నిర్వహించ నున్నారు. కాగా రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొంటామని, ఇది తెలంగాణ రైతులకు ఎంతో మేలు చేస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి వేలాది మంది యువకులు ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.వారి అక్రమాల వల్ల నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ సీఎం, కాంగ్రెస్ అధ్యక్షుడు కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని, వారి కుటుంబ పాలన, అవినీతి పాలన ఇక సాగదు అనేలా వారికి గుణపాఠం చెప్పాలని ఓటర్లను కోరారు. ' వారిద్దరు రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. అక్కడ ఓడిపోతామనే భయంతో కామారెడ్డి వచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే. డిసెంబర్ 3న ప్రజలు కేసీఆర్‌ను తరిమేసినట్లుగా తీర్పు రానుంది. మీ అందరి ఆశీర్వాదంతో మాకు 300 మంది ఎంపీలు ఉన్నారు. మేము బలహీనంగా ఉన్నపుడు మీరు అండగా ఉన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం పని చేస్తే.. మేము మీ బిడ్డల భవిష్యత్తు కోసం పని చేస్తాం అని ప్రధాని మోదీ చెప్పారు.

## మతపర రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం

సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. మిగులు రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా అమిత్ షా మార్చారు. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరటం ఖాయమని అమిత్ షా అన్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గిస్తూ.. మొదట కేబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. కేసీఆర్ హయాంలో యువత సహా.. అన్ని వర్గాలు నిరాశలో ఉన్నాయని అమిత్ షా పేర్కొన్నారు. పాస్‌పోర్ట్, మియాపూర్ భూములు, ఔటర్ రింగ్ రోడ్, గ్రానైట్, మనీ లాండరింగ్.. కేసీఆర్ సర్కార్ అవినీతి మయమయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు పథకాలు వస్తున్నాయని అమిత్‌షా తెలిపారు. లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని కేసీఆర్ మాట తప్పారన్నారు. రూ.3,116 నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని అమిత్ షా ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చేయడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందన్నారు. ఫార్మా సిటీ, విద్యా సిటీ, టెక్స్ టైల్స్ పార్క్.. ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ వలనే తెలంగాణ రాష్ట్రం ఆలస్యమవుతోందన్నారు. కాంగ్రెస్, ఎంఐఎంకు ఓటు వేస్తే.. బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లేనని అమిత్ షా పేర్కొన్నారు. తెలంగాణ భూముల వేలంలో రూ. 4వేల కోట్లు అవినీతి జరిగిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓఆర్ఆర్ లీజు వేలంలోనూ, కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా కుంభకోణం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని అమిత్ షా పేర్కొన్నారు. లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు.. అదీ జరగలేదన్నారు. ఉద్యోగ పరీక్షల పేపర్లు చేసి కుంభకోణానికి పాల్పడ్డారని మండిపడ్డారు. రైతులకు రూ. లక్ష రుణమాఫీ చేస్తామని పూర్తి చేయలేదని తెలిపారు. రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మరిచిపోయారు. హైదరాబాద్ లో 4 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం ఏమైందని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని షా తెలిపారు.

రెండు దశాబ్దాలుగా మాదిగ సామాజికవర్గానికి అన్యాయం జరుగుతోందని అమిత్ షా పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణను వేగవంతం చేయటం కోసం కేంద్ర కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇంట్లో కూర్చుని ప్రభుత్వాన్ని నడిపేవారికి పరిపాలన ఏం తెలుసని ప్రశ్నించారు. ఫాంహౌస్‌లో కాదు .. ముఖ్యమంత్రి సచివాలయంలో ఉండాలన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే విచారణ జరిపి అవినీతి పరులను జైలుకు పంపుతామని అమిత్ షా పేర్కొన్నారు.

బీజేపీ అధికారంలోకి వచ్చాక.. ప్రస్తుత పథకాలను కొనసాగిస్తామన్నారు. ఎంఐఎం వలనే కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించటం లేదన్నారు. కేంద్ర నిధులపై తెలంగాణ సీఎం కేసీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. దక్షిణాదిలో అన్ని రాష్ట్రాలపై బీజేపీ ఫోకస్ చేసిందని అమిత్ షా పేర్కొన్నారు.

## దొరలతెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య పోరు

- దొరలతెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య పోరు
- తెలంగాణ ఇస్తే కెసిఆర్ కుటుంబమే బాగుపడింది
- బిజెపి, బిఆర్ఎస్‌లు రెండూ ఒక్కటే
- ప్రజా తెలంగాణ ఆకాంక్ష కాంగ్రెస్ లక్ష్యం
- ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం
- ఆదిలాబాద్ ప్రచార సభలో రాహుల్ వెల్లడి

ఆదిలాబాద్,నవంబర్25 : బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటేనని, అధికారం కోసం ఈ రెండు పార్టీలు కలసి పనిచేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ప్రజా తెలంగాణ రావాలనే తన ఆకాంక్షన్నారు. దొరల తెలంగాణలో అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యమ కారులకు 200 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామన్నారు. ఆరు గ్యారంటీలను మొదటి కేబినెట్ సమావేశంలోనే అమలు చేశారు. తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో నరేంద్ర మోదీ ఒక్కటేనన్నారు. నరేంద్ర మోదీకి కేసీఆర్, ఎంఐఎం పార్టీ ఇద్దరూ స్నేహితులేనన్నారు. ప్రజా తెలంగాణ రావాలనేదే తన ఆకాంక్ష అని ఆదిలాబాద్? సభలో రాహుల్ గాంధీ అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల కలలను నాశనం చేశారన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణలో అవినీతి జరిగిందన్నారు. ప్రజా తెలంగాణలో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తూ ప్రతి మహిళ ఖాతాలో రూ. 2,500 జమచేసి వంట గ్యాస్? ను రూ, 500 లకే అందిస్తామన్నారు. రూ. 4 వేలు వృద్దులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇస్తామన్నారు. రాజీవ్? ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షలు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని అందజేస్తామన్నారు. తెలంగాణలో ఇక బిఆర్ఎస్ అవినీతి పాలన అంతం కాబోతున్నదని, బిజెపి, బిఆర్ఎస్ రెండూ తెలంగాణ ద్రోహ పార్టీలని అన్నారు. బోధన్‌లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం,నరేంద్ర మోడీ నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. నా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారు.. నాకు ప్రభుత్వ ఇంటిని తొలగించారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారని.. అక్కడ మోడీ.. ఇక్కడ కేసీఆర్ ఒకటే అని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ కారు పంచర్ అయ్యిందన్నారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతోందని తెలిపారు. కాళేశ్వరం పేరుతో పెద్ద కుంభకోణం చేశారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. దొరలకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. మళ్ళీ అధకారంలోకి వేస్తే భూములు గుంజుకుంటారని విమర్శించారు. కేసీఆర్ చదువుకున్న పాఠశాల కాంగ్రెస్ పార్టీ కట్టిందే అని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ఐటీ సిటీ చేసింది కాంగ్రెస్ అని.. మెట్రో కాంగ్రెస్ హయంలోనే వచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు దోపిడీదారులన్నారు. లిక్కర్ మాఫియా, భూదందా కేసీఆర్ కుటుంబంలో ఉందని దుయ్యబట్టారు. దళితబంధు, ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్ దారి మళ్లించారని ఆరోపించారు. వచ్చేది ప్రజల ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ఏ బిల్లు పెట్టినా కేసీఆర్ మద్దుతు ఇచ్చారన్నారు. మూడు బిల్లులను తాను కళ్ళారా చూసినట్లు తెలిపారు. తెలంగణ తన సొంత ఇల్లు అని పేర్కొన్నారు. కేసీఆర్ మీద ఒక్క కేసు పెట్టలేదని.. కేసీఆర్‌కు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపించారు. కేసీఆర్, బీజేపీని తరిమికొట్టాలని.. కేంద్రంలో బీజేపీని, మోడీని ఓడించాలని పిలుపు నిచ్చారు. కేసీఆర్ తెలంగాణలో, మోడి ఢిల్లీలో రాజ్యమేలుతున్నారని అన్నారు. కారు టైరులు కాంగ్రెస్ పంచర్ చేసిందని.. బీఆర్ఎస్ గాలి తీశారని.. ఢిల్లీకి వెళ్లి మోడీని పంచరు చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల తెలంగాణ తెచ్చుకుందామని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

## దమ్ముంటే రేవంత్ బీసీ సీఎం ప్రకటన చేయాలి

### బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహరావు

అమరావతి,నవంబర్25 :కేసీఆర్ తెలంగాణను రాజకీయాల కోసం వాడుకొని దగా చేశారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహరావు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో బీజేపీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.ధరణి పేరుతో దొరికిందల్లా దోచుకున్నారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ భూ బకాసుర పార్టీ అంటూ వ్యాఖ్యానించారు. కాళేశ్వరం పేరుతో అవినీతి చేశారని ఎంపీ జీవీఎల్ నరసింహరావు ఆరోపణలు చేశారు. మోడీ చెప్పిందే చేస్తారని.. బీసీ సీఎం నినాదంతో నిశ్శబ్ద విప్లవం మొదలైందన్నారు. బీసీలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మళ్ళీ వందేళు అయిన అవకాశం రాదన్నారు. ఊహకు అందని ఫలితాలు వస్తాయన్నారు. దమ్ముంటే రేవంత్ బీసీ సీఎం ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. ముస్లింల కోసం ఐటీ పార్కా.. ఇంత దిగజారుడు రాజకీయాలు ఎక్కడ చూడలేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మాట ఏవైనా దేశాలు వింటే నవ్వుతారన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై పూర్తి స్థాయి శిక్ష పడాలంటే బీజేపీని గెలిపించాలని జీవీఎల్ నరసంహరావు ప్రజలను కోరారు. ఢిల్లీ లిక్కర్ స్కాంకు ఇక్కడే బీజం పడిందని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ అన్నారు. లిక్కర్ స్కాంలో ముగ్గురిని అరెస్ట్ చేశారని.. కవిత, అరవింద్ కేజ్రీవాల్ కూడా జైలుకు వెళ్తారన్నారు. అవినీతికి పాల్పడిన వారెవరూ తప్పించుకోలేరన్నారు. కోడ్ వర్డ్స్ తో పెట్టుకొని చాటింగ్ చేశారని ఆయన చెప్పారు. ఎన్నికల సందర్భంగా తెలంగాణలో తాను అనేక ప్రాంతాల్లో తిరిగానని.. ప్రజలంతా ఇదే చెప్తున్నారని.. లక్ష ఉద్యోగాలు ఎక్కడ అని యువత అడుగుతున్నారన్నారు. నిరుద్యోగ భృతి ఏమైంది అంటూ బీఆర్ఎస్ సర్కారును ప్రశ్నిస్తున్నారని చెప్పారు. కేజీ టూ పీజీ ఫ్రీ అన్నారు .. మర్చిపోయారని.. 7లక్షల మందికి ఇల్లు ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఆలోచనలన్ని ఒకేలాగా ఉంటాయన్నారు బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ.

## ఇజ్రాయిల్‌కి సహకరించిన ముగ్గురిని బహిరంగంగా ఉరితీసిన పాలస్తీనా

**తుల్కర్మ్,నవంబర్25 :** ఇజ్రాయిల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో హమాస్ దారుణానికి ఒడిగట్టింది. ఇజ్రాయిల్ సైనికులకు సహకరించారనే నెపంతో ముగ్గురు పాలస్తీనా పౌరుల్ని బహిరంగంగా ఉరి తీశారు. ఇజ్రాయిల్‌కి సహకరించినందుకు వెస్ట్‌బ్యాంక్ ప్రాంతంలో ఈ హత్యలు జరిగాయి. తుల్కర్మ్‌లో రెండు మృతదేహాలను విద్యుత్ స్తంభానికి వేలాడదీశారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తుల్కర్మ్‌లో హత్యకు గురైన ఇద్దరు వ్యక్తులు హంజా ముబారక్(31), అజం జుబ్రా(29) అని ఇజ్రాయిల్‌కి చెందిన ఎన్12 వార్తా ఛానెల్ గుర్తించింది. జెనిన్‌లో మూడో వ్యక్తిని హతమార్చినట్లు ఫాక్స్ న్యూస్ నివేదించింది. మీరు దేశద్రోహులు, మీరు గూఢాచారులు అంటూ గుంపు నినాదాలు చేస్తుండగా, వీరిని ఉరితీశారు. హమాస్, ఇస్లామిక్ జిహాద్ ఉగ్రసంస్థలకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు చనిపోవడానికి అవసరమైన సమాచారాన్ని ముగ్గురు వ్యక్తుల ఇజ్రాయిల్ సైన్యానికి ఇచ్చారని ఉరితీశారు. ఇజ్రాయిల్ సైన్యానికి సాయం చేసినందుకు తమకు డబ్బులు అందినట్లు ఓ వ్యక్తి వీడియో రికార్డింగ్‌లో ఒప్పుకున్నాడు. ఇన్‌ఫార్మర్లకు, దేశద్రోహికి ఎలాంటి రక్షణ ఉండదని, మా యోధుల హత్యల్లో ఎవరి ప్రమేయమైనా ఉందని రుజువైతే అతడికి వెంటనే మరణశిక్ష విధిస్తామని రెసిస్టెన్స్ సెక్యూరిటీ అనే సంస్థ ఉరిశిక్షల గురించి వ్యాఖ్యానించింది. అక్టోబర్7న ఇజ్రాయిల్ పై హమాస్ ఉగ్రవాదులు భారీ దాడికి తెగబడ్డారు. దాదాపుగా 1200 మందిని క్రూరంగా చంపేశారు. మరో 240 మందిని బందీలుగా పట్టుకెళ్లారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్ గాజాపై దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 13 వేల మంది పైగా పాలస్తీనియన్లు మరణించారు. తాజాగా ఖతార్, ఈజిప్ట్ మధ్యవర్తిత్వంతో నాలుగు రోజుల పాటు ఇజ్రాయిల్-హమాస్ మధ్య సంధి ఒప్పందం జరిగింది. ప్రస్తుతం హమాస్ చెరలో ఉన్న 50 మంది బందీలను విడుదల చేయనుంది. అందుకు ప్రతిగా ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలను విడుదల చేస్తుంది.

## సిఎం కెసిఆర్ రెగ్గొట్టే వ్యాఖ్యలు

**హైదరాబాద్,నవంబర్25 :** ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 30న బాన్సువాడ ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును పరిశీలించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ భారత ఎన్నికల సంఘానికి రిపోర్ట్ చేశారు. కేసీఆర్ వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయంటూ ఈసీఐ అడ్వైజరీ కమిటీకి లేఖ రాశారు. కేసీఆర్‌కు లేఖ పంపాలని అడ్వైజరీ కమిటీ నిర్ణయించింది. దీంతో ఈసీఐ ఆదేశాల మేరకు శుక్రవారం అర్ధరాత్రి కేసీఆర్‌కు సీఈవో వికాస్ రాజ్ లేఖను పంపించారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి ఘటనపై స్పందిస్తూ కేసీఆర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ సీఈసీకి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

prajamantalau daily pages (26-11)_times of varha main (13-2).qxd 11/26/2023 7:30 AM Page 4



## మంథని ప్రజలారా మేల్కోండి

### బహుజన ఘీంకార సభను విజయవంతం చేయండి

### మార్పు కోసం చేస్తున్న సమరంలో చేతులు కలపండి



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (ప్రజామంటలు):** మంథని నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించనున్న బీఎస్పీ బహిరంగ సభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సభల్లోబహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధినేత, మడమ తిప్పని నాయకుడు, సకల వర్గాల అభివృద్ధి కాంక్షించే సేవకుడు, గురుకులాలను అభివృద్ధి దిశగా నడిపించిన విద్యావేత్త, మాజీ అడిషనల్ డీజీ, డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, మెంబర్ అఫ్ పార్లమెంట్ రాంజీ గౌతమ్ లు పాల్గొంటారని, మొదట మంథని, రామగిరి, కమాన్ పూర్, మంథని (ముత్తారం) మండలాల ప్రజలతో మంథని అంబేద్కర్ చౌరస్తాలో ఉదయం 11 గంటలకు, అలాగే కాటారం మహదేవ్పూర్ , ముత్తారం మల్హర్ రావు, , పలిమల మండలాల ప్రజలతో మధ్యాహ్నం మూడు గంటలకు కాటారం అంబేద్కర్ చౌరస్తా లో సభలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సభల్లో భారీ ఎత్తున ప్రజలు, కార్యకర్తలు నాయకులు పాల్గొని, బహుజన వాదాన్ని బలపరచాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని లో మార్పుకు నాంది వాచకం పలకాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళలకు సౌభాగ్యం తులసి ఉసిరి కళ్యాణం

(సిరిసిల్ల రాజేందర్ శర్మ)



**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** కార్తీక మాసంలో తులసి ఉసిరి చెట్లకు కళ్యాణం చేయడం వల్ల సకల సౌభాగ్యాలు చేకూరుతాయని మహిళల విశ్వాసం. సనాతన హిందూ ధర్మంలో తులసి ఉసిరి చెట్లను శ్రీ లక్ష్మి విష్ణుమూర్తి స్వరూపాలుగా భావిస్తారని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. కార్తీక శుద్ధ ద్వాదశి నుండి కార్తీకపౌర్ణమి వరకు ఏ రోజు వీలైతే ఆ రోజు తులసి ఉసిరి చెట్లకు కళ్యాణం చేస్తారని ఆయన అన్నారు. శ్రీమహావిష్ణువుకు ప్రతిరూపమైన, ప్రీతికరమైన ఉసిరికాయలతో కూడిన కొమ్మను కార్తీకశుద్ధ ద్వాదశిరోజు తులసితో కలిపి పూజించి దీపారాధన చేయడం ఎంతో శ్రేష్ఠం. అందుకే ఆ రోజున తులసీ వివాహం పేరుతో తులసి, ఉసిరి చెట్టుకు పరిణయం చేస్తారని దీపాలు వెలిగించి, తులసికి, ఉసిరిచెట్టుకు పూజలు చేసి విశేషమైన పుణ్యఫలితాలను పొందుతారని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు. దేవతారాధనకు తులసి దళం చాలా శ్రేష్ఠం. శ్రీమహావిష్ణువు ఎంతో ప్రీతికరంమైన పత్రములలో తులసి ఒకటి. నువ్వులలో దాగిన నూనెలాగా, పెరుగులో దాగిన వెన్నలా, ప్రవాహంలో దాగిన నీటిలాగా, ఇంధనంలో దాగిన అగ్నిలాగా శ్రీమహావిష్ణువు తులసి మొక్కలో నిగూఢంగా ఉంటాడని బ్రహ్మోపనిషత్తు తెలుపుతోంది. ఉసిరి ధాత్రి కాయలు సాలగ్రామ స్వరూపమని ఉసిరికాయ పై దీపాన్ని వెలిగించి దానం చేస్తే కార్తీక దామోదర స్వామి అనుగ్రహంతో పుణ్యం లభిస్తుందని పురాణాలు చెపుతున్నాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఉసిరికాయలను పలు వ్యాధుల నివారణకు విరివిగా ఉపయోగిస్తారు త్రిఫలాలలో ఉసిరికాయ ఒకటి. తులసి సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపం. చిలుకు ద్వాదశి రోజు తులసికోట వద్ద ఆకాశదీపం వెలిగించడం సంప్రదాయం. ఈ దీపాలను వెలిగిస్తే శుభఫలితాలు చేకూరుతాయని హిందువుల విశ్వాసం. చాతుర్మాస్యవ్రతం ఆచరించిన సాధకులు కార్తీకశుద్ధ ద్వాదశిరోజు వ్రతసమాప్తి చేయడం అనాదిగా వస్తున్న ఆచారం. ఆధ్యాత్మికం పరంగానే కాక, శాస్త్రీయపరమైన రీతిలో కూడా తులసికి అత్యంత ప్రాముఖ్యత ఉన్నది. కేవలం మూడడుగులు వరకు చిన్న పొద వలే ఎదిగే తులసి పరిమళాలను వెదజల్లుతూ దుర్గంధాలు తొలగించి దోమలతో పాటు క్రిమికీటకాలు నశించడానికి చాలా ఉపయుక్తమైనది. వైద్యపరంగా, ఆరోగ్యదృష్ట్యా తులసి ఆకులు, గింజలు, వేళ్లు, కొమ్మలు ఉపయోగకరమైనవే. తులసి దళాలను నీటిలో వేసి తీసుకున్న, నేరుగా తీసుకున్న రుగ్మతలు తొలగి చర్మసౌందర్యం పెరుగును. రకరకాల సాంక్రామిక వ్యాధులను (అంటు వ్యాధులు) తులసితో నివారించవచ్చు. అటు ఆధ్యాత్మికం ఇటు ఆరోగ్యం చేకూర్చడం తులసి ఉసిరి పూజల విశిష్టత అని చెరుకు మహేశ్వర శర్మ పేర్కొన్నారు. రాయికల్ మండలం లోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో కార్తీక మాసం సందర్భంగా గోదావరి నదిలో స్నానాలు తులసి ఉసిరి కళ్యాణం, దీపారాధన దీపదానం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

### కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి

## అరవింద్ పై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదు



**ఇబ్రహీంపట్నం నవంబర్ 25 (ప్రజామంటలు):** మండల పరిధిలోని మూలరాంపూర్ గ్రామాన్ని అరవింద్ ధర్మపురి ఎంపీగా ఉన్న సమయంలో మూలరంపూర్ గ్రామాన్ని దత్తత గ్రామంగా ప్రకటించిన తర్వాత మూలం రాంపూర్ గ్రామం అభివృద్ధికి సహకరించారు. పాఠశాలల ఇరువైపులా 13 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. గ్రామంలో సిసి రోడ్లకు 30 లక్షలు. పాఠశాల బిల్డింగ్ 18 లక్షలు. ప్రస్తుతం నిర్మాణంలో ఫంక్షన్ హాల్ మరి స్కూల్ బిల్డింగ్ బస్టాండ్ కూడా ఎంపీ గారు ఇచ్చిన నిధులే.మరియు మూల రాంపూర్ గ్రామంలో బుచ్చమ్మ వాటర్ ప్లాంట్. స్మశానవాటికల్లో బోరు. గంగానది నుండి చెరువులోనికి నీళ్లు రావడానికి మోటార్స్ వీటన్నిటిని కూడా బిజెపి ఆధ్వర్యంలోనే జరిగినవి. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి ఇన్ని పనులు చేసిన కానీ బి ఆర్ఎస్ నాయకులు ముల రాంపూర్ గ్రామానికి ఒక్క రూపాయి ఇవ్వలేదు అనడం బి ఆర్ఎస్ నాయకు లు తప్పుడు ప్రచారం చేయడం ఇది కరెక్ట్ కాదు, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా మూలరాంపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారు అని బిజెపి కార్యకర్తలు తెలియజేశారు, ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కల్వకుంట ఆ విద్యా సాగర్ రావు గత పది సంవత్సరాల నుండి ఈ గ్రామానికి ఏమి పని చేశారో చూపిచండి. ఎమ్మెల్యే ఈ సంవత్సరం మొదలుపెట్టిన పనులు పాఠశాలలో బాత్రూంలు, మహిళ సంఘాల భవనము, గ్రామపంచాయతీ భవనం, పది సంవత్సరాలు అయినా ఒక్కటి కూడా పూర్తిగా కాలేదు. ప్రజలకు దొంగ హామీ ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారు. ఎంపీ నిధుల నుండి వచ్చిన పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకుంటున్నారు. మీకు ఎంపీ అరవింద్ గురించి మాట్లాడే స్థాయి మీది కాదు అని బిజెపి కార్యకర్తలు అన్నారు.

## ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ర్యాపిడ్ యాక్షన్ బలగాల ఫ్లాగ్ మార్చ్



**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి, కొప్పూరు, ముస్తఫాపూర్, గట్ల నర్సింగాపూర్, మల్లారం, ధర్మారం గ్రామాలలో శనివారం కేంద్ర పోలీసు బలగాలతో, స్థానిక పోలీస్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలలో భరోసా కల్పించేందుకు, రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలనే లక్ష్యంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఫ్లాగ్ మార్చ్‌లోని సైనికులను సన్మానించిన విద్యార్థులు

**కొడిమ్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్మీ ఫ్లాగ్ మార్చ్ లో భాగంగా సైనికులను విజ్ డమ్, విద్యాభారతి విద్యాసంస్థల విద్యార్థినీలు మంగళహారతి ఇచ్చి వీర తిలకం దిద్ది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాల్లోకి యువతకు అవకాశం కల్పించండి

### స్వతంత్ర అభ్యర్థి గద్ద సతీష్ యాదవ్ నియోజకవర్గంలో విస్తృత పర్యటన



**హుస్నాబాద్ 25 నవంబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కేంద్రంలో మల్లేచెట్టు చౌరస్తా, సైదాపూర్ లో పర్యటించిన స్వతంత్ర అభ్యర్థి గద్ద సతీష్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నియోజకవర్గంలో యువతకు రాజకీయాల్లోకి అవకాశం కల్పించాలని రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తుకు పునాదులు వేసేది యువత అని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే యువ నాయకులతోనే సాధ్యమని రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో అభివృధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు మి అమూల్యమైన ఓటును చపాతీ రోలర్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్ద అజయ్, గద్ద అనిల్, సాయి, రాజు, మహేష్, నిఖిల్, వినయ్, రంజత్, కిట్టూ, దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం

### ఇంటింటి ప్రచారంలో మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్



**ఎల్కతుర్తి నవంబర్ 25 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తూ ఇంటింటా తిరుగుతూ 6 గ్యారెంటీల గురించి వివరిస్తూ గెలిచిన వెంటనే 2 లక్షల రైతు రుణమాఫీపై తొలి సంతకమని చెప్పుతూ ప్రతి ఆడబిడ్డకు నెలకు 2500 వందల రూపాయల చొప్పున ఇస్తామని తెలుపుతూ, కౌలు రైతుకు కూడా రైతుబంధు ఇస్తామని ప్రచారం చేసుకుంటూ నిరుద్యోగ భృతి ఇస్తామని, గడపగడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరు పొన్నం ప్రభాకర్ కే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ గొర్రె సదానందం, సాతూరి సదానందం, సాతూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా హుషారుగా కారు ప్రచారం



**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కారు గుర్తు ప్రచారంలో భాగంగా భీమదేవరపల్లి మండలం వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ, ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో గ్రామ అధ్యక్షుడు సాతూరు చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామకూడలి వద్ద గ్రామ ప్రజలతో ప్రజా సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. హ్యాట్రిక్ దిశగా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ సబ్బండ వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వెంట ఉన్నారని, కేసీఆర్ పరిపాలనే కావాలని ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు విద్యార్థి నాయకులు కోరుకుంటున్నారు. పది సంవత్సరాల సుపరిపాలన ప్రజలకు అందిచిన కెసిఆర్ సర్కారు మళ్లీ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజా సంక్షేమ పథకాలే మళ్లీ ప్రభుత్వం ఏర్పడడానికి శ్రీరామ రక్షగా నిలుస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కండె సుధాకర్, దళిత ప్రజాసంఘాల నాయకులు రేణికుంట్ల బిక్షపతి, నాగిళ్ల చందర్, పార్నందుల సురేష్, కాదాస్ ప్రవీణ్, తాళ్లపల్లి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**గొల్లపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం 106 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసారు. వ్యాధి నిరోధక టీకాల గురించి పలు సూచనలు చేసి సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల వైద్యాధికారి నరేష్, సూపర్వైజర్ నరేందర్, ద్వారక, శారద, హెల్త్ అస్సిస్టెంట్లు, ఏ.ఎన్.యం. లు, ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి

### ముత్తారంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ



**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారం గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాడవాడలా తిరుగుతూ ఓటర్లకు ఆరు గ్యారెంటీలను వివరిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊరడి జైపాల్ రెడ్డి, కడారి ఆదాం, మ్యాక స్వామి, రేణికుంట్ల యాకుబ్ ఆధ్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%""%. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరాజు శంకర్, మ్యాక దేవయ్య, యెహోను కడారి వీరభద్రయ్య, మామిడాల చంద్రశేఖర్, మట్టేడ లింగయ్య, తాడూరి నిరంజన్, దండెపల్లి కమలాకర్, మ్యాక విజేత, పోగుల ప్రసాద్, మ్యాక శ్రీను, ఇంగే తిరుపతి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బిజెపికి భారీ షాక్

### మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రంజాన్ రాజీనామా



**జమ్మికుంట నవంబర్ 25 (ప్రజామంటలు):** ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ హుజురాబాద్ నియోజకవర్గం లో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. బిజెపి పార్టీకి చెందిన జమ్మికుంట మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రంజాన్ శనివారం రాజీనామా చేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి మైనారిటీలకు వ్యతిరేకమైనప్పటికీ పార్టీలో క్రమశిక్షణగా పని చేస్తున్నప్పటికీ ఎటువంటి ఆదరణకు నోచుకోలేదని, చిన్న చూపు చూడడం, గ్రూపు రాజకీయాలు చేయడం, దీనికి తోడు ఈటెల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం లో గెలవలేను అనుకొని నియోజకవర్గాన్ని వదిలి గజ్వేల్ లో పోటీ చేస్తూ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడంతో పార్టీలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎట్టి పరిస్థితులలో పార్టీ గెలిచే అవకాశాలు లేనందున అలాగే మైనారిటీలకు బిజెపిలో చిన్న చూపులు చూడడం వల్ల దీంతో పార్టీకి రాజీనామా చేసి కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ తెలియజేస్తానని తెలిపాడు.

## పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### 26, 27న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణ

### ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలి

### డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో రివ్యూ



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 25 (ప్రజామంటలు):** సజావుగా పోలింగ్ నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు.శనివారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మంది రంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల పోలింగ్ సమయంలో మైక్రో అబ్జర్వర్లను భూపాల్ పల్లి నియోజకవ ర్గం వారు కాకుండా ములుగు, హన్మకొండ నుండి ఉన్నవారిని ఎంపిక చేసి వారికి నియామకం అందించే అవసర మైన శిక్షణ అందించాలని కలెక్టర్ సూ చించారు. భూపాల్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం లో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవ సరమైన బ్యాలెట్ పత్రాలను ఇతర నియోజకవర్గం అధికారుల నుంచి రాత్రి కల్లా తెప్పించుకొని, 2 రోజులలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయా లని, దీనికి సంబంధించి ప్రతి ఒక్కరికి సమాచారం అందించాలని కలెక్టర్ సూ చించారు. అసెంబ్లీ పోలింగ్ నిర్వహ ణకు సంబంధించి ఈవిఎం యంత్రాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రా లను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్ర కారం కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాల ని, భూపాల్ పల్లి నియోజకవర్గం లో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నం దున , ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదనపు బ్యాలెట్ యూనిట్లను ఏ విధంగా కనెక్ట్ చేయాలో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, పోలింగ్ కేంద్రాల వారిగా బృందాల వివరాలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం త్రాగునీటి సౌకర్యం మెడిక ల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఎన్నిక ల విధులు నిర్వహించే ఉద్యోగులకు భోజనం సదుపాయం కల్పించాలని కలెక్టర్ సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో భాగంగా 317 పోలింగ్ కేంద్రాలకు 317 టేబుళ్ళు, కుర్చీలు సెక్టార్ మ్యాపింగ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, పోలీస్ కౌంటర్స్ డ్రైవర్ బస్సుల పార్కింగ్ బస్సు నెంబర్స్ పోలింగ్ కేంద్రాల నెంబర్లు, రూట్ మ్యాప్ లు, ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి ట్రైలర్ నిర్వ హించాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద టెంప్ట్ ఏర్పాటు చేయాలని భోజన వసతులు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమాదేవి, ఎన్నికల నోడల్ అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (26-11)_times of varha main (13-2).qxd 11/26/2023 7:30 AM Page 5



## బిజెపి, బీఆర్ఎస్‌లు

# రెండు 'ఒక్క తాను ముక్కలే'

**మాయమాటలతో ఓటర్ల చెవిలో పువ్వులు పెట్టడానికి ముందుకు వస్తున్న పువ్వు పార్టీలు**

**ఈ నెల 30న జరిగే ఎన్నికల రోజు 'పువ్వులు' వాడిపోవాల్సిందే**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్**





**జమ్మికుంట నవంబర్ 25 (ప్రజామంటలు):** మాయమాటలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న పువ్వు పార్టీలను నియోజకవర్గం నుండి తరిమికొట్టాలని గతంలో కల్లిబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన భారాస, భాజపా ఎర్రి పుష్పాలను ఏరి పారేయాలని జమ్మికుంట ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతులగూడెం , అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వోడితెల ప్రణవ్ బాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలపై ధ్వజమెత్తారు .నియోజకవర్గం లోని ప్రజలందరి కష్టాలలో తోడుంటా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ బాబు ప్రజలకు హామీనిచ్చారు. ప్రణవ్ బాబు రాకను స్వాగతించిన గ్రామస్తులు ప్రణవ్ కు డప్పుచప్పుళ్లు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలు గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు .కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ ప్రజలకు ప్రతి ఒక్కరికి చేతులు జోడించి అభివాదం చేశారు. నేను మీలో ఒక్కడిని మీ ఇంట్లో కొడుకు లాగా ఆదరించాలని మీతో పాటు మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పాలించింది ప్రజలకు చేసింది ఏందని ప్రశ్నించారు. మేనిఫెస్టో రూపొందించిన తర్వాత మేము నిర్ణయించిన 500 గ్యాస్ సిలిండర్ ధరను 400 కి ఇస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదేల్లుగా అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని సిలిండర్ ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి మనం బహుమానంగా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే అన్నారు. నియోజకవర్గంలోని హమాలి కార్మికుల సంక్షేమం కోసం హమాలీ బోర్డ్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

**మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ**

మాటిచ్చి నెరవేర్చే తత్వం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మీ ఇంటికి చేర్చేబాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇంటికి అందిస్తామని. మహిళలకు బస్సు ప్రయాణం మొత్తం ఫ్రీగా ఉంటుందని, పెన్షన్ 4000గా చేస్తున్నామని, అర్హులైన అందరికీ భూమితో పాటు రూపాయలు ఐదు లక్షలు ఖర్చుతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. యువతీ యువకులకు చదువుకోవడానికి 5 లక్షల రూపాయల యువ వికాసం పథకాన్ని రూపొందించమని ఆయన పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానేనన్నారు. యువకుల ఉన్నత చదువుల కోసం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఏ ఒక్క మండలంలో స్టడీ సెంటర్ లేదని, నియోజకవర్గంలోని ప్రతి మండలానికి స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఏడుసార్లు హుజురాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందిన వ్యక్తి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. మళ్లీ మూడేళ్ల క్రితం వచ్చి నన్ను చంపుకుంటారో.. సాదుకుంటారో... అంటే మళ్ళీ అవకాశం ఇచ్చినప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులను సైతం తీసుకురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి అరుకాల వీరేశ లింగం ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి శారద మల్లయ్య ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న ఎగ్గని శ్రీనివాస్, సలీం, ఎర్రం సతీష్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మోత్కులగూడెం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ సంపదను కార్పొరేట్ శక్తులను తాకట్టు పెడుతున్న బిజెపి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**



**జమ్మికుంట నవంబర్ 25 (ప్రజామంటలు):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ, దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న బిజెపి అభ్యర్థులను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపి మేనిఫెస్టో మోసపూరితమైనదని, రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలు తెచ్చి 700 మంది రైతులను పొట్టన పెట్టుకున్న విషయాన్ని రైతులు ఇంకా మర్చిపోలేదని, 29 చట్టాలను 4లేబర్ కోడులుగా చేస్తోందని, కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. స్విస్ బ్యాంకు లో ఉన్న నల్ల డబ్బులు తెచ్చి పేద ప్రజలకు పంచుతామన్నారని వెనక్కి తెచ్చారా అని ఎద్దేవా చేశారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. బిజెపిని గెలిపిస్తే తెలంగాణకు బీసీలు ముఖ్యమంత్రిగా చేస్తామంటే ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. 2021 లో జరపాల్సిన జనాభా లెక్కల సేకరణను వాయిదా వేయడమే కాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల గణనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని పేర్కొన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపైన, మహిళలపై దాడులు జరగని రోజు లేదని విమర్శించారు. 2014లో ఆకలి సూచికలో 125 దేశాల్లో 104వ దేశంగా ఉన్న భారతం దేశం నేడు 111వ స్థానానికి దిగజారిందని పేర్కొన్నారు. దేశంలో పెద్ద ఎత్తున పేదలు ఆకలికి అలమటిస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందని దుయ్యబట్టారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను వారి ఖాతాలో వేసుకుని ఎన్నికల సందర్భంగా ఓటర్లను మభ్యపెట్టడానికి తప్ప మరొకటి కాదని విమర్శించారు. బిజెపి మోసపు ఉపన్యాసాలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పీడితుల సమస్యలపై ప్రభుత్వాలు నిలదీసేది కమ్యూనిస్టులేనన్నారు. ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తూ, ప్రజల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని, నియంతృత్వ చట్టాలను తీసుకొస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులు అన్ని అంబానీ, అదా ని లాంటి కార్పొరేట్ కుబేర్లకు కట్టబెడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ పార్టీ చెప్పినట్లు అధికారంలోకి వచ్చే పరిస్థితి లేనప్పటికీ గెలవగలిగే చోట ఆ పార్టీని గెలవకుండా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. బిజెపిని దీటుగా ఎదుర్కొనే అభ్యర్థికి సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ నాయకులు గుండేటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ



**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే 192 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు. ఇందులో భాగంగా కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 44 మంది విద్యార్థులకు, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో 90 మంది విద్యార్థులకు, జిల్లా పరిషత్ హై స్కూల్ భీమదేవరపల్లిలో 19 మంది విద్యార్థులకు, జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ ముల్కనూరు నందు 7 మంది విద్యార్థులకు, జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ముల్కనూర్ నందు 13 మంది విద్యార్థులకు, జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్తపల్లిలో 19 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పి జ్యోతి మాట్లాడుతూ, తల్లి పేరున ట్రస్టు ఏర్పాటు చేసి సమాజంలోని పేదలకు సేవ చేయడము అనేది మరువరానిదని, ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడము, పదవ తరగతి విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డ్స్ ఇవ్వడం, టాలెంట్ టెస్టులు నిర్వహించడం అబి ,నందనీయమని తెలిపారు. ట్రస్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎ. వెంక టేశ్వరరావు, టీఎస్ ఎంఎస్ వైస్ ప్రిన్సిపాల్ బి. కుమార్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిఆర్పి హిమసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూ భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆరెంజ్ కలర్ డే వేడుకలు




**సనత్ నగర్, నవంబర్ 25 ( ప్రజామంటలు):** న్యూ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం ఆరెంజ్ కలర్ డే వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నర్సరీ, ఎల్.కే.జీ, యూకేజీ స్టూడెంట్స్ అంతా ఆరెంజ్ కలర్ డ్రెస్సులతో పాటు క్యారెట్, ఆరెంజ్ పండ్ల రూపాలను ధరించి బెలూన్స్ తో ఆడుతూ, పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... పిల్లలందరికి ఆరెంజ్ కలర్ గురించి, ఆ రంగులో ఉన్న క్యారెట్, ఆరెంజ్ పండ్ల ప్రాముఖ్యత, అవి తినడం వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద్ సమక్షంలో చేరికలు



**కోరుట్ల నవంబర్ 25 (ప్రజామంటలు):** పట్టణంలోని 26వ వార్డులో బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్ సమక్షంలోబిజెపి కోరుట్ల పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ్ ఆధ్వర్యంలో యువజాగృతి యూత్ అధ్యక్షుడు జిన్న నరేష్ యూత్ సభ్యులు కల్లెడ మనోజ్ ఎడ్ల రంజిత్, శ్రీగాదె రాజు, బొల్లవేని మహేష్, ఎంబేరి సాయిచరణ్, మకునూరి నాగరాజు, మామిడాల కిషోర్, బోగ వికాస్, గుండేటి రంజిత్, పి. చిరంజీవి మరియు యువ జాగృతి యూత్ సభ్యులందరూ బిజేపిలో చేరారు. బిజెపి సిద్ధాంతాలకు మరియు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలన ప్రజాసంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 26 వార్డు 178వ బూత్ అధ్యక్షురాలు చిరుమల్ల జయశ్రీ, యాదగిరి బాబు, శీలం వేణుగోపాల్, సుధవేని మహేష్, మాడవేని నరేష్, కలాల సాయిచంద్, పోతుగంటి శ్రీను, రాగంశెట్టి సాయి కంటం ఉదయ్, మిట్టపెల్లి సాయి, బిజెపి మహిళా కార్యకర్తలు హేమలత, లత, వార్డు ప్రజలు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో విద్యుత్ అంతరాయం

**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** నవంబర్ 26 ఆదివారం జాతీయ రహదారి (నేషనల్ హైవే) విస్తరణ పనుల నిమిత్తం వాటర్ వర్క్ సబ్ స్టేషన్ పరిధిలోని ఎక్స్ ప్రెస్ ఫీడర్ మరియు హస్నాబాధ్ ఫీడర్ లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపవేయబడును. కావున పరిశ్రమ వినియోగదారులు, హస్నాబాద్ గ్రామ విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు సహకరించగలరని ఏఈ/ ఆపరేషన్/ చలిగల్ ఒక ప్రకటనలో కోరారు.



ఎన్నికల పోలింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జగిత్యాల జిల్లా ఎన్నికల పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర అన్నారు. శనివారం గొల్లపెల్లి, చిల్వకోడూరు, ధర్మరాం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలలో వసతులు, బ్యారికేడ్ ఏర్పాట్లు, పోల్ చిట్టీల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్ పాల్గొన్నారు. అనంతరం పవిత్ర కోటి లింగాల దర్శనం చేసుకున్నారు.

## జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**జగిత్యాల నవంబర్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల టౌన్, రాయికల్, జగిత్యాల రురల్ అర్బన్, సారంగాపూర్, బీర్పూర్ మండలాల్లో ని గ్రామాల్లో కాంగ్రెసు నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెసు అభ్యర్థి జీవన్ రెడ్డి దరూర్,లో ప్రచారం చేసి కాంగ్రెసు పార్టీ పేదల పక్షపాతి అంటూ, ఆరు గ్యారంటీలు అందరికి ఉపయోగ పడతాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణా అప్పులపాలైందని విమర్శించారు. జగిత్యాల లోని 18,17, 2 వార్డుల్లో నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ 6 గ్యారంటీల పుస్తకాలను అందజేస్తూ చేతి గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే గా జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, చిట్ల శంకర్, తాంద్ర సురేందర్, గౌతమ్ రెడ్డి, చిట్ల అంజన్న, ఎన్నం నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి, లక్ష్మణ్, ఎన్న మధుకర్ రెడ్డి, సిద్ధం మురళి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, చారి, పొలు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



భీమదేవరపల్లి మండలంలోని వంగర, రంగయ్యపల్లె గ్రామాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పాల్గొన్న తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, మండల ఇంచార్జి తాళ్లపల్లి ఐలయ్య, తూముల శ్రీకాంత్, శిఖ కొమురయ్య తదితరులు

## హస్తం గుర్తుకు ఓటు వేయండి

**జువ్వాడి నర్సింగరావుని గెలిపించండి**



**కోరుట్ల నవంబర్ 25 (ప్రజామంటలు):** జువ్వాడి నర్సింగరావు గెలుపే లక్ష్యంగా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరు గ్యారెంటీల ప్రచారంతో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన జువ్వాడి నర్సింగారావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని తన గెలుపు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తప్పక అమలు చేస్తామని అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేని వారికి వంద గజాల స్థలం ఐదు లక్షల రూపాయలు ఇస్తుందని మహాలక్ష్మి పథకం కింద వివాహం అయిన మహిళలకు ప్రతినెల 2500 ఇస్తుందని గృహ జ్యోతి పథకం కింద ఎస్సీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తుందని రైతు భరోసా కింద కౌలు రైతులకు ఏడాదికి 15 వేల రూపాయలు ఇస్తుందని నిరుద్యోగ భృతి 3500 రూపాయలు ఇస్తుందని ప్రతినెల ఆసరా పింఛను 4000 రూపాయలు ఇస్తుందని ఇవే కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ఇంకా ఉన్నాయని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తుందని రాజీవ్ ఆరోగ్య భీమా కింద పది లక్షలు వరకు ఉచిత వైద్యం చేయించుకునే సౌకర్యం కూడా కల్పిస్తుందని ఆటో డ్రైవర్లకు ప్రతి ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తుందని కళ్యాణ లక్ష్మి పథకం కింద పెళ్లి చేసుకునే ప్రతి ఆడపిల్లకి తులం బంగారం, లక్ష రూపాయలు అందిస్తుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బర్కం చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ బర్కం నరసయ్య వార్డు మెంబర్ ద్యాగ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర స్వామి, దేవాలయ మాజీ డైరెక్టర్ ద్యాగ వెంకన్న, వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ ఎనుగందుల రమేష్, కాంగ్రెస్ నాయకులు కటుకం రాజేష్, మహ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్‌కు తన కిడ్డి బ్యాంకు డబ్బులు ఇచ్చిన చిన్నారి చరిత



**జమ్మికుంట నవంబర్ 25 (ప్రజామంటలు):** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలుపులో భాగస్వామ్యం అవుతూ నేనూ సైతం అంటూ తెలంగాణ విద్యార్థి ఉద్యమాకారులు అన్నం ప్రవీణ్ కూతురు అన్నం చరిత తాను పొదుపు చేసుకున్న కిడ్డి బ్యాంక్ డబ్బులను ఎన్నికల ఖర్చుల కోసం శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ని మోత్కూలగూడెం ప్రచారానికి వచ్చిన వొడితల ప్రణవ్ కి ఇచ్చి తన మద్దత్తు తెలిపారు.

prajamantalau daily pages (26-11)_times of varha main (13-2).qxd 11/26/2023 7:30 AM Page 6



# మీకు ఓటెందుకు వేయాలో.. చెప్పండి సార్..

## బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం



**సనత్ నగర్ నవంబర్ 25 (ప్రజామంటలు):** సనత్నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ బూత్ నెంబర్ 110 పరిధిలోని సీసీ నగర్ ఫేజ్ 3 లో సీనియర్ బీ.ఆర్.ఎస్. నాయకులు టి.కృష్ణ , కేఎం కృష్ణ, కుమార్ యాదవ్, దేశపాక శ్రీనివాస్ లతో కలసి బూత్ ఇంచార్జ్, డివిజన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వినయ్ సుంకపాక ఇంటింటికి ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు ఓటు వేసి, మూడో సారి గెలిపించాలని ఓటర్లను కలసి విజ్ఞప్తి చేశారు. నమునా ఈవీఎం బ్యాలెట్ మిషన్ ను ప్రదర్శించి, ఓటు ఎలా వేయాలో ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్తి, విఘ్నేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## అడ్లూరి సభకు అదిరిపోయిన జనం

### గెలుపు తథ్యమని తేల్చి చెప్పిన బుగ్గారం



**బుగ్గారం నవంబర్ 25 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం బుగ్గారంలో నిర్వహించిన ప్రచార సభకు అదిరిపోయే జనం హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ఓపికతో గంటల పాటు ఆసీనులై అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలుపు ఖాయమని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. మీ అందరూ నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రాధేయ పడ్డారు. గత ఎన్నికల్లో కూడా మీరు గెలిపిస్తే నా గెలుపును కొప్పుల ఈశ్వర్ దొంగ తనంగా తారు మారు చేశారని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్ సతీమణి ప్రసంగిస్తూ జరిగిన అన్యాయాన్ని, గత నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడి పోయిన విధానాన్ని భావోద్వేగంతో వివరించగా సభకు హాజరైన మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కంట కన్నీరు గార్చారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ.... తమ పార్టీ ద్వారా సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నామని అందరం కలిసి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ పదేండ్ల పాలనలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, నిర్బంధాలు, చిత్ర హింసలు, ధర్మపురి నియోజక వర్గం స్థాయిలో సమస్యలను, బిఆర్ఎస్ నాయకుల ఆగడాలను, అరాచకాలను వివరించారు. ఈ సభలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, తెలంగాణ జన సమితి ధర్మపురి నియోజక వర్గ ఇంచార్జీ రామగిరి సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగునూరి నర్స గౌడ్, రామగౌడ్, మసర్తి రాజిరెడ్డి, శీగిరి అంజన్న, జంగ శ్రీనివాస్, కండ్లే మదన్, చిట్ల విజయ్, బత్తుల తిరుపతి, గోవిందుల రమణ, చారి, తాడేపు లింగన్న, రెంటం శ్రీధర్, వెంకన్న, లచ్చన్న, రాజన్న, రాజమల్లు, అంజన్న, వెంకన్న, పోచమల్లు తదితులున్నారు.

### రాయికల్ మండలంలో భా.జ.పా. ఎమ్మెల్యే అభ్యర్థి

## డా. బోగ శ్రావణి గడప గడపకు ప్రచారం



**రాయికల్ నవంబర్ 25 (ప్రజామంటలు):** గడప గడపకు ప్రచారంలో భాగంగా నేడు కొత్తపేట, మంత్యా నాయక్ తండా, చింతలూరు, బోర్నపల్లి, తట్లవాయి, కట్కాపూర్ గ్రామాల్లో పర్యటించి బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరిన ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి. డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... మన తెలంగాణ సమగ్రాభివృద్ధికి కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తూ సుస్థిరమైన పురగతి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో సానుకూలమైన మార్పు కోసం అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ అన్ని రకాలుగా అండగా నిలుస్తోంది. గ్రామ పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం పంపించిన నిధులను దారి మళ్ళించి రాష్ట్ర ప్రభుత్వం వారి అవసరాలకు ఉపయోగించి ఈరోజు కేంద్రం నుండి నిధులు ఇవ్వడం లేదు అని అబద్దాలు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అమల్లో వచ్చిన వెంటనే నాలుగు సిలిండర్లు సంవత్సరానికి ఉచితంగా అందిస్తా మని, నవజాత బాలికలపై రెండు లక్షల లబ్ధి చేకూరాలని ఫిక్స్ డిపాజిట్ కూడా చేస్తామని, డిగ్రీ పిజీ విద్యార్థులకు ఉచిత ల్యాప్ టాప్స్ ని అందించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు ఉచిత పంట బీమాను మరియు రైతులకు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు రూ.2500 ఇన్పుట్ అసిస్టెంట్ ని కూడా అందజేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి, మండల అధ్యక్షులు అన్నవేణి వేణు, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఎంపిటిసి ఆకుల మహేష్, లక్ష్మీనారాయణ, గంగాధర్, భూత అధ్యక్షులు కోటే రాధాకృష్ణ, నరసయ్య, వెంకటేష్, మల్యాల వెంకటేష్, ఎట్టి మోర్చా తిరుపతి నాయక్, ముంజం సాయి, రాకేష్, గంగాధర్, శేఖర్, సత్యం, ప్రభాకర్, భూమేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు బహిరంగ లేఖ

### 80 ప్రశ్నలతో మంత్రిని సూటిగా ప్రశ్నించిన చుక్క గంగారెడ్డి

### వెలుగులోకి అంజామాన్ బ్యాంక్ దోపిడీ, కోరుట్ల లాకప్ డెత్, భూ కబ్జాలు, కిడ్నాప్ లు

### ఇథనాల్ ఇండస్ట్రీ పై మంత్రి మాయమాటలు

### పదేండ్ల పాలనలో ప్రజల కష్ట-నష్టాలు, సమస్యలపై 15 పేజీల ఉత్తరం

### ఈ ప్రాంత ప్రజల ఉసురు తలుగక మానదని ఆవేదన



**బుగ్గారం నవంబర్ 25 (ప్రజామంటలు):** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను సూటిగా ప్రశ్నిస్తూ ధర్మపురి నియోజక వర్గ ప్రజలు మీకు ఇంకా కూడా ఓటెందుకు వేయాలో చెప్పాలంటూ సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ ఉద్యమ కారుడు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి శనివారం బుగ్గారం నుండి ఓ బహిరంగ లేఖ విడుదల చేశారు. నియోజక వర్గంలోని ప్రజా సమస్యలు, పదేండ్ల పాలనలో నియోజక వర్గ ప్రజలపై చిత్ర హింసలు, కుట్ర పూరిత చర్యలు, దోపిడీలు, భూ కబ్జాలు, ప్రజలకు జరిగిన అన్యాయాలు, అక్రమాలు, అక్రమ కేసులు, దాడులు - దౌర్జన్యాలు, నాణ్యత లేని అభివృద్ధి పనులు, విచ్చల విడిగా నిధుల దుర్వినియోగం, వరిధాన్యం దోపిడీ, విద్య - వైద్యం లపై కొప్పుల నిర్లక్ష్యం, ఇథనాల్ ఇండస్ట్రీ, నీళ్ళ దోపిడీ, త్రాగు నీరు ఇతరత్రా సమస్యలపై 80 ప్రశ్నలతో 15 పేజీల బహిరంగ లేఖను చుక్క గంగారెడ్డి రూపొందించారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కొప్పుల ఈశ్వర్ ను చుక్క గంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2009 నుండి ధర్మపురి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచి, ప్రభుత్వ చీఫ్ విప్ గా, మంత్రిగా ఉండి కూడా కొప్పుల ఈశ్వర్ నియోజక వర్గ ప్రజలకు తీరని అన్యాయం చేశాడు తప్ప మేలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. దొంగలను, దోపిడీ దారులను, మాఫియాను, స్మగ్లర్లను, భూ కబ్జా దారులను పెంచి పోషించాడని ఆరోపించారు. కొప్పుల ఈశ్వర్ అండదండలతోనే ధర్మపురి నియోజక వర్గంలోని ప్రజలకు అనేక రకాలుగా ముప్పు వాటిల్లిందని అన్నారు. అరాచకాలు, అక్రమాలు, దోపిడీలు, దాడులు - దౌర్జన్యాలు, భూ కబ్జాలు, దుర్వినియోగాలు, హత్యలు, మోసాలు, విచ్చల విడిగా పెరిగి పోయాయని అన్నారు. గ్రామాలలో పంచాయతీల పేరుతో కూడా బిఆర్ఎస్ నేతలు అక్రమంగా, అన్యాయంగా దోచుకున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను కూడా అర్హత లేని బిఆర్ఎస్ కార్యకర్తలకు, వారి అనుచరులకు కట్టబెట్టారు తప్ప నిజంగా అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు తీసైన ఇథనాల్ ఇండస్ట్రీ కట్టి తీరుతాం అన్న దృఢ సంకల్పంతో స్థంభంపల్లి, పాషిగామ ఇతరత్రా గ్రామాల ప్రజలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రహింసలు చేయించారని అన్నారు. నేడు మాట మార్చి ఓట్ల రాజకీయం చేస్తూ నా ప్రాణం ఉన్నంత వరకు ఇథనాల్ ఇండస్ట్రీ కట్టనీయనని కొప్పుల ఈశ్వర్ మోసపూరిత మాటలతో ప్రజలను మరోసారి మోసం చేసి ఓట్లు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన వాపోయారు. 2013 డిసెంబర్ లో జరిగిన ధర్మపురి అంజమాన్ బ్యాంక్ (పిఎసిఎస్) దొంగతనం, అసలైన దొంగలను పట్టి సొత్తు రికవరీ చేయక పోవడం, కోరుట్ల లాకప్ డెత్ లో బుగ్గారంకు చెందిన సాన చంద్రయ్య హత్య, బిబి రాజ్ పల్లిలో యువకుని కిడ్నాప్, తుపాకీతో బెదిరింపులు, ఒక ఎస్సీ యువకుని పై సాక్షాత్తు మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మ దిన వేడుకల్లోనే భౌతిక దాడి, బుగ్గారం జీపిలో కోటికి పైగా నిధులు దుర్వినియోగం, లక్షల్లో రికవరీ అయినా సర్పంచ్ సస్పెండ్ కాకపోవడం, అక్రమ కేసులు పెట్టడం, దళిత బిడ్డలను మోసాలకు గురి చేయడం, రాయపట్నంతో సహా నియోజక వర్గంలోని ఏడు మండలాలలో గల భూ కబ్జాలు, ఇసుక మాఫియా, అధికారుల బదిలీలకు భారీగా చేతి వాటాలు ఇతరత్రా ప్రధాన సమస్యలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ కూడా బాధ్యుడని చెబుతూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. కొప్పుల ఈశ్వర్ పరిపాలన కాలమంతా దొంగలు, దోపిడీ దారులు, రౌడీలు, గుండాలు రాజ్యం ఏలారని, వారికే ఈ ఈశ్వరుడు పట్టం కట్టి ప్రజలను వేదించెందుకు పరోక్షంగా సహకరించాని ఆవేదన వెలిబుచ్చారు. ఇంతటి నేరాలు - ఘోరాలు చేయించి కూడా ఇంకా ఏ మొఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడగడానికి వస్తున్నావని మంత్రి కొప్పుల ఈశ్వర్ ను చుక్క గంగారెడ్డి సూటిగా ప్రశ్నించారు. ధర్మపురి నియోజక వర్గ ప్రజలు కొప్పుల ఈశ్వర్ కు తగిన బుద్ధి చెప్పడానికి ఎప్పుడో సిద్ధమై అవకాశం కోసమే వేసి చూశారని అన్నారు. ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కొప్పుల ఈశ్వర్ ను తన ఇంటి దొంగల ద్వారానే వీడ్కోలు చెప్పించి సాగనంపే రోజు వచ్చిందన్నారు. ధర్మపురి ప్రజలు గత 14 ఏండ్లుగా అనుభవించిన బాధలు, కష్టాలు, నష్టాలు, ఇతరత్రా అన్ని కూడా కొప్పుల ఈశ్వర్ కు, అతని అనుచరులకు శాపాలుగా మారాయని అన్నారు. వాటన్నిటికీ తగిన విధంగా ఈ నియోజక వర్గ ప్రజల ఉసురు తలుగక మానదు అని చుక్క గంగారెడ్డి హితవు పలికారు.

## కోరుట్లలో బీజేపీ ఖాళీ

### కమలం పార్టీ కకావికలం.. బీజేపీ పార్టీకి కోలుకోలేని దెబ్బ

### ఎమ్మెల్సీ కవిత సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన బీజేపీ ముఖ్యనేతలు



**కోరుట్ల నవంబర్ 25 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు, టౌన్ అధ్యక్షుడితో పాటు దాదాపు 200 మంది నాయకులు పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం బీజేపీని కుదుపుకుదిపింది. కోరుట్లలో బీజేపీ ఖాళీ అయిన పరిస్థితి కనిపిస్తోంది. బీజేపీ పార్టీకి చెందిన అత్యంత కీలకమైన నాయకులు, కోరుట్ల టౌన్ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునిత, 12వ వార్డు కౌన్సిలర్ అలేఖ్య, ఆమె భర్త మురళీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో శనివారం గులాబీ కండువా కప్పుకున్నారు. అంతేకాకుండా, బీజేవైఎం మెట్ పల్లి టౌన్ అధ్యక్షుడు పసునూరి ఆనంద్, యూసఫ్ నగర్ మాజీ సర్పంచులు శంకర్, రాజు, వార్డు సభ్యుడు జాఫర్ తో పాటు వారి వెంట దాదాపు 200 మంది యువకులు కూడా చేరారు.

### కమలం పార్టీ కకావికలం....

భారీ సంఖ్యలో ముఖ్యనేతలు మొత్తం బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో బీజేపీ పార్టీ కకావికలమైంది. నియోజకవర్గంలో బీజేపీకి ముఖ్యమైన నాయకులు బీఆర్ఎస్ లో చేరడంతో ఆ పార్టీకి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కోరుట్ల, మెట్ పల్లి టౌన్లతో పాటు పరిసర గ్రామాల్లో రాజకీయంగా పట్టు ఉన్న ఈ నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం వల్ల ఇక కోరుట్లలో బీజేపీ ఖాళీ అయినట్లయ్యిందని అంటున్నారు. అయితే, ముఖ్య నాయకులు మూకుమ్మడిగా పార్టీ మారడం పార్టీకి కోలుకోలేని దెబ్బతగిలినట్లయ్యింది. బీజేపీలో క్రియాశీకలంగా ఉన్న ఈ నాయకుల ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. అలాంటి వారు పార్టీ మారడం బీఆర్ఎస్ కు కలిసొచ్చే అంశం.

## భారీ మెజార్టీతో మనమే గెలుస్తున్నాం

### మన ప్రభుత్వమే ఏర్పడుతుంది.



**ఇబ్రహీంపట్నం నవంబర్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని, కుటుంబ పాలన వచ్చిందని రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పై విసుకు చెందారని బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని భారీ మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.... కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలో ఉంటే బీసీలకు, ఎస్సీలకు న్యాయం జరుగుతుందని, బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్ వెంకట్, ఇబ్రహీంపట్నం మండల ఇంచార్జ్ ఆకుల లింగారెడ్డి, జకరయ్య, తీగల శ్రీధర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, పంతంగి వెంకటేష్ యాదవ్, పుస్తె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం

### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్ట్ చార్ట్స్ అండ్ మోడల్స్



**హుజూరాబాద్ నవంబర్ 25 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో వారాంతం రోజైనా శనివారం ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల లోనీ లీడ్ కరికులంలో భాగంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లలు వివిధ రకాలైన చర్ట్స్ , మోడల్స్ తయారు చేశారు. అలాగే తయారుచేసిన చార్ట్స్ పై విద్యార్థులు, టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అనర్గళంగా మాట్లాడినారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించిన డెమో క్లాసెస్ తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ హుజూరాబాద్ మండలంలో ఉన్న ఏకైక లీడ్ స్కూల్ మా విజ్ఞాన్ స్కూల్ అని, విద్యార్థులలో అన్ని రకాల నైపుణ్యం పెంపొందించడం కోసం ఈ కరికులం బాగా తోడ్పడుతుందని, పెద్దపెద్ద పట్టణాలలో ఉన్న విద్యార్థులు ఏ కరికులంలో చదువుకుంటారో అంతటి గొప్ప నగరాలతో పోటీపడి మా విజ్ఞాన్ పాఠశాల పిల్లలు చదువుతున్నారని, దీనికి సహకరిస్తున్న తల్లిదండ్రులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మొదటి ఎస్ ఎల్ సి ప్రోగ్రాం నిర్వహించామని విద్యార్థులను ఎంకరేజ్ చేయడం కోసం యాక్టివిటీ బేస్డ్ మెథడ్ లో ఈ ప్రోగ్రాం నిర్వహించామని, దీనివల్ల పిల్లలలో ఉన్న భయం తొలగిపోతుందని తెలిపారు. అలాగే హాజరైన తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలు పాఠశాలలో అన్ని నైపుణ్యాలు సంపాదిస్తున్నారని, ఇంత చక్కటి పాఠశాలను నడిపిస్తున్న పాఠశాల యాజమాన్యానికి, పనిచేస్తున్న టీచర్లకు పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి క్లబ్ ఏరియా లో కార్నర్ మీటింగ్

### పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత



**మెట్ పల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణంలోని 8, 9, 10, 20 వ వార్డులకు సంబంధించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా క్లబ్ ఏరియా లో కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో అత్యధిక అభివృద్ధి జరిగిందని 60 ఏళ్లు పాలించిన వారు ఏమి చేయలేనిది తొమ్మిది నెలలో కేసీఆర్ ప్రభుత్వం చేసిందని ప్రజలు దానిని అవగాహన చేసుకుని కారు గుర్తుకు ఓటు వేసి కల్వకుంట్ల సంజయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమ, సాంబార్ ప్రభాకర్, కౌన్సిలర్ ఇన్చార్జి నాయకులు, పార్టీ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నేడు గీతా విద్యాలయం మైదానంలో జర గనున్న "ప్రజాఆశీర్వాద సభ" ఏర్పాట్లను రాజ్య సభ ఎంపి దామోదర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్లతో కలిసి పరి శీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు.

prajamantalau daily pages (26-11)_times of varha main (13-2).qxd 11/26/2023 7:31 AM Page 7



# కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కు మద్దతుగా

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రచారం



**కోరుట్ల నవంబర్ 25 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కు మద్దతుగా కోరుట్ల పట్టణంలోని 5 ప్రధాన కూడళ్ళలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత తోపాటు పాల్గొన్న పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ప్రజలు.

# భాజపా కార్యకర్త జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎంపీ అరవింద్



**ఇబ్రహీంపట్నం నవంబర్ 25 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎంపీ ధర్మపురి అరవింద్ ఎర్దండి గ్రామానికి చెందిన భాజపా కార్యకర్త వెల్లుల్ల అరవింద్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కోయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు దాసరి రాజేందర్, బాసెట్టి గణేష్, గాండ్ల రాజేందర్, గూడూరి గంగాధర్, కార్యకర్తలు నూకల మహేష్, గాండ్ల రవీందర్, గాండ్ల వినోద్, బాసెట్టి గణేష్, దేశెట్టి వినీష్, భాశెట్టి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తాం



**వేలేరు నవంబర్ 25 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లోగా పక్కాగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల సంపత్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి మహిళ ఖాతాలో మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు వేసి, పింఛను 4000 లకు పెంచుతామని తెలిపారు. రైతు భరోసా కింద 15000 పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి 12000, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు 5 లక్షల విద్యా కార్డులు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, దోపిడీ చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తకొండ ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లు




**భీమదేవరపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు)**: కొత్తకొండ వీరభద్ర దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా 2024 జాతర సందర్భంగా జరిగిన టెండర్ కం, బహిరంగ వేలములలో టెండర్ దారులు ఎవరు రానందున కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు, గుమ్మడికాయలు, కోరమీసాలు అమ్ముకోను హక్కు, పుట్నాలు, ప్యాలాలు అమ్ముకొనే హక్కు, పార్కింగ్, కొబ్బరి ముక్కల సేకరణ హక్కు, బియ్యం, బట్టలు, కండువాలు, చీరలు సేకరించుకొను హక్కు తదితర టెండర్ కం బహిరంగ వేళములు డిసెంబర్ ఏడవ తేదీ గురువారంనకు వాయిదా వేసినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. లోయస్ట్ కొటేషన్ల ద్వారా తడకలు పందిళ్లకు కలిపి రెడ్డి సంపత్ జమ్మికుంట రూ. 30,000/-, రంగులు, సున్నాలు వేయుటకు గుర్రపు వెంకన్న ధర్మారం 62,000/-, లైటింగ్ ఏర్పాటు చేయుట 1,18,000/- లకు నమోదు చేసి హక్కులు దక్కించుకున్నారు. దేవాలయం వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ వివిధ షాపుల టెండర్ కం బహిరంగ వేలములలో షాప్ నం.4 వల్లాల ప్రవీణ్ 4500/- రూ. లకు షాప్ నం. 10 గంగారపు లలిత 5600/-, షాప్ నం.12 మారుపాక తిరుపతి, 1500/-, షాప్ నం. 13 జాటోత్ కిషన్ 6500/-, షాప్ నం. 14 కొంద్ర వెంకటస్వామి 7200/-, షాప్ నం. 15 కొంద్ర వెంకటస్వామి 4000/-, ఇతరుల కన్నా హెచ్చుపాట పాడి షాపులు నడిపించుకొను హక్కును పొందినట్లు తెలిపారు. ఈ షాపుల కాలపరిమితి మూడు సంవత్సరములు ఉంటుందని తెలిపారు. షాప్ నంబరు 2,3 షాపులకు టెండర్ దారులు రానందున తిరిగి 7.12.2023 తేదీన నిర్వహించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ వరంగల్ డివిజన్ ఇన్స్పెక్టర్ గూడూరి సంజీవ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం ఆగమవుతుంది

### ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** యాభై ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని అసలు పట్టించుకోలేదని ఇప్పుడు వచ్చి ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు .కాంగ్రెస్ పార్టీ తప్పుదారిన అధికారంలోకి వస్తే రాష్ట్రం పూర్తిగా ఆగం అవ్వడమే కాకుండా ప్రజలు అన్ని విధాలుగా అరిగోశపడతారని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గోవింద్ పల్లి, చిల్వాకోడూర్, దట్నూర్, భీంరాజ్ పల్లి, చందోలి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన మంత్రికి పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, డప్పు చప్పుళ్ళు, మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. మంత్రికి ఆయా గ్రామాల్లో అడుగడుగునా బ్రహ్మ రథం పట్టారు. పెద్ద ఎత్తున మహిళలు, యువతులు తరలిరావడంతో ఆయా గ్రామాల్లో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చెప్తారు వాటిని ప్రజలు విని విననట్లు ఉండి ప్రస్తుతం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసిన ,చేస్తున్న చేయబోయిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ వాళ్లు అడ్డుకోవడం వల్ల ఆగిన యాసంగి రైతుబంధు అన్ని అడ్డంకులను తొలగించుకొని రెండు రోజుల్లో రైతుల ఖాతాలోకి జమ అవుతాయని మంత్రి తెలిపారు. తను అధికారం కోసం ఆరాటపడడం లేదని కేవలం ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం కోసం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఇన్నేళ్లు చిత్తశుద్ధితో పనిచేశానని ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలబడి బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి మరొక అవకాశం తనకు కల్పించాలని ప్రజలను ఓటు అభ్యర్థించారు. గొల్లపెల్లి మండలంలో అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపానని అలాగే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం పథకాల అమలులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపానని ఎవరెవరో వచ్చి చెప్పే కలబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని సీఎం కేసీఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఫోరం జిల్లా చైర్మన్ రాజసుమన్ రావు, ఎంపీపీ శంకరయ్య, ఏఎంసి చైర్మెన్ హనుమండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రమేష్, యూత్ అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షులు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి, గొల్లపల్లి ఉప సర్పంచ్ రాజశేఖర్, బిఆర్ఎస్వి మండల శాఖ అధ్యక్షుడు చందు, సర్పంచ్ ల ఫోరం మండల శాఖ అధ్యక్షులు రమేష్, సర్పంచులు రవీందర్, పావని నగేష్ గౌడ్, నాయకులు, కమలాకర్ రావు, ఎల్లలా రవీందర్ రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులతో కటారి చంద్రశేఖర రావు

### అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఒక అవకాశం ఇవ్వండి

### గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం



**గొల్లపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు కటారి చంద్రశేఖర రావు ఓటర్లను ఓటు అభ్యర్థించారు .శనివారం గొల్లపెల్లి మండలంలో రాపెల్లె గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా మూడుసార్లు ఎమ్మెల్యేగా స్వల్ప ఓట్ల తేడాతో లక్ష్మణ్ కుమార్ ఓడిపోయినప్పటికీ ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తున్నారన్నారు. లక్ష్మణ్ కుమార్ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. విజ్ఞతతో ఆలోచించి చేతి గుర్తుకు ఓటు వేసి లక్ష్మణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు పార్టీలో కి చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా స్వాగతించారు. లక్ష్మణ్ కుమార్ గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర రామన్న గౌడ్, ఉపాధ్యక్షులు కొక్కుల జలంధర్, నక్క గంగరాజం, గంద్ర రామారావు, మారంపల్లి అర్జున్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అవినీతికి సాక్ష్యం ఈ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన

### పటాన్ చెరు సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జె. మల్లికార్జున్



**పటాన్ చెరు నవంబర్ 25 (ప్రజామంటలు):** పటాన్ చెరు సీపీఎం అభ్యర్థిగా జె.మల్లికార్జున్ తనదైన శైలి లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యలపై, కార్మిక వర్గ సమస్యలపై ప్రశ్నించే గొంతుక అయిన సీపీఎంకు ఓటు ద్వారా పట్టం కట్టాలని విన్నవించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలపడకుండా నిలువరించింది వామపక్ష పార్టీలేనన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పట్ల లోపాయకార వైఖరి అని విమర్శించారు. ఏక పక్షంగా అహంకారపూరితంగా మమ్మల్ని సంప్రదించకుండా కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశం స్వయానా మన రాష్ట్ర ముఖ్యమంత్రే తెలియజేశారని ఇదే అవినీతికి సాక్ష్యమన్నారు. ప్రజాస్వామ్య ఉనికే లేకుండా కేంద్ర బీజేపి ప్రభుత్వం కుట్ర చేస్తుంది.. మతోన్మాదం పేట్రేగిపోతున్నా, బలహీన వర్గాలపై నిత్యం దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించదన్నారు. ప్రజలను మతాలవారీగా, కులాల వారిగా చీల్చి మతపరమైన అంశాలలో వారిని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తోంది. ధరల పెరుగుదలను అదుపు చేయడానికి, పేదరికం నిర్మూలన వంటి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో శాస్త్రీయ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనన్నారు. దయచేసి ప్రజలు అవగాహన తో సిపిఎం పార్టీ, తనకు విలువైన ఓటు వేసి బావి తరాలను మతతత్వ, ఆర్థిక దోపిడీల నుండి విముక్తి కలిగించాలని అభ్యర్థించారు.

# "పిల్లల కోసం" ప్రారంభం కమీషనర్ "కరుణ"తో ఆరంభం




**కోరుట్ల నవంబర్ 25 (ప్రజామంటలు):** ప్రాథమిక విద్యా రంగంలో విద్యా ప్రమాణాలను పెంచటానికి తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమీషనర్ శ్రీమతీ వాకాటి కరుణ "పిల్లల కోసం" తొలిమెట్టు సామూహిక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభించారని జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమం అధికారి మరియు అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కే.వెంకయ్య గుర్తు చేశారు.జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని రామాలయం సమీపంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున "పిల్లల కోసం" తొలిమెట్టు సామూహిక ఉద్యమం కార్యక్రమం ప్రారంభమయ్యింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ అదేశాల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి మరియు అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కె.వెంకయ్య మాట్లాడుతూ%ాా%. కరోనా కారణంగా ప్రాథమిక విద్యా ప్రమాణాలు బాగా తగ్గిపోయాయని గుర్తు చేయగా, తిరిగి ఆ విద్యా ప్రమాణాలను పెంచటానికి కళాశాల విద్యా కమిషనర్ వాకాటి కరుణ కంకణం కట్టుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులకు (పీఓ) శిక్షణ ఇచ్చారని, దాంతో ఆపీఓ లు, డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వటంతో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగు కానున్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వాలంటీర్లు విధిగా పాఠశాలల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు మంచి నైపుణ్యాలను అందించాలని అయన వాలంటీర్లకు హితవు పలికారు.ప్రాథమిక విద్య ప్రమాణాలను పెంచుతున్నందుకు "పిల్లల కోసం" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన కళాశాల విద్యా కమిషనర్ వాకాటి కరుణతో పాటు "పిల్లల కోసం" జట్టు సభ్యులను ప్రత్యేకంగా కే. వెంకయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్రం ఉపన్యాసకులు అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, సిబ్బంది రమేష్, స్వప్న, నారాయణ, వాలంటీర్లు రీచా, అఖిల, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

### బంగారం ఆభరణాలు, నగలు దోచుకెళ్లిన దొంగలు

**గొల్లపల్లి నవంబర్ 25 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో గాజెంగి సత్తయ్య అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లోకి చోరబడిన దొంగలు బంగారు ఆభరణాలు రూ. 10,000 నగదు తో పాటు, 150 యూరోలను అపహరించుకపోయారు. బాధితుడు పోలీసులకు తెలిపిన వివరాలు ప్రకారం సత్తయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల23 తన బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. శనివారం ఇంటికి తిరిగి వచ్చిన సత్తయ్య ఇంటి తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి నిర్ఘాంతపోయారు. వెంటనే ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లోని సామాన్లు చిందర వందరగా ఉండడాన్ని గమనించాడు. కపుబోర్డు సైతం పగలగొట్టి ఉండడాన్ని గమనించగా అందులో దాచిన 14 గ్రాముల బంగారం, రూ. 10,000 తో పాటు, 150 యూరోలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి లబోదిబో మన్నారు. వెంటనే తేరుకొని పోలీసులకు సమాచారం అందించిగా ఎస్ఐ తన సిబ్బందితో వచ్చి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, సిడిఆర్ ను రంగంలోకి దించి చుట్టుపక్కల ఆరా తీశారు. ప్రాథమిక విచారణ అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నరేష్ కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన

### మైనంపల్లి కెటిఆర్‌పై చేసిన విమర్శలపై సిఈఓ వికాస్ రాజ్ ను కలిసిన బిఆర్ఎస్ లీగల్ సెల్ టీమ్

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతోందని, కర్ణాటక ప్రభుత్వం తెలంగాణలో ప్రకటనలపై సిఈవో వికాస్‌రాజ్‌కు బిఆర్ఎస్ లీగల్ సెల్ బృందం ఫిర్యాదు చేసింది. శనివారం బిఆర్ఎస్ లీగల్ సెల్ బృందం నేత సోమా భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆరు అంశాలతో పాటు మైనంపల్లి హన్మంతరావు కెటిఆర్ పై చేసిన విమర్శలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కర్నాటకలో ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే ప్రజల సొమ్ముతో తెలంగాణలో ప్రకటనలు ఇస్తున్నారని ఇది పూర్తిగా కోడ్ ఉల్లంఘనకు పాల్పడినట్లేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యారెంటీ కార్డుల పంపిణీ చేస్తూ ఎన్నికల నిబంధనలు పాటించడం లేదన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com